మా కలం.. మీ గళం..

RNI : APTEL/ 2017/74310

# మన గళం

దిన పత్రిక

పబ్లిషర్స్ : ఆంధ్రప్రదేశ్, తెలంగాణ | ఎడిటర్ : నంద కిషోర్ | సంపుటి : 08 | సంచిక : 69 | గురువారం | 14 - 08 - 2025 | పేజీలు: 8 | వెల: 4

## కోల్డ్ స్టోరేజ్ ఏర్పాటుకు భూమిని గుర్తించండి



3లో..



## తీర్పును పరిశీలిస్తాం

**ప్రజల భద్రత, జంతువుల హక్కుల మధ్య సమతుల్యత అవసరమన్న సుప్రీంకోర్టు**

మన గళం, న్యూఢిల్లీ : ఢిల్లీలో తీవ్రమైన సమస్యగా మారిన వీధికుక్కల బెడదపై సుప్రీంకోర్టు కీలక తీర్పును వెలువరించిన సంగతి తెలిసిందే. వీటి వల్ల రేబిస్ మరణాలు పెరుగుతున్నాయని, 8 వారాల్లోపు వీధి కుక్కలను షెల్టర్లకు తరలించాలని జస్టిస్ పార్ధీవాలి, జస్టిస్ ఆర్.మహదేవన్ లతో కూడిన ధర్మాసనం ఆదేశించింది. ఈ తీర్పుపై పలువురు ప్రముఖులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. తీర్పుపై పునరాలోచించాలని కోరతూ చీఫ్ జస్టిస్ కు లేఖ రాశారు. ఈ నేపథ్యంలో

2 లో..



# అప్రమత్తంగా ఉండడి

- □ భారీ వర్షాలు, వరదలపై ముఖ్యమంత్రి ఉన్నతస్థాయి సమీక్ష
- □ కృష్ణా నదికి 5 లక్షల క్యూసెక్కుల వరద వచ్చే అవకాశం ఉందని అంచనా
- □ లోతట్టు ప్రాంతాల్లో సహాయక చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశం

మన గళం, అమరావతి : రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు మంత్రులు, అధికారులతో సమీక్ష నిర్వహించారు. సీఎం క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన ఈ సమీక్షకు మంత్రులు వంగలపూడి అనిత, నిమ్మల రామానాయుడు, సీఎస్ విజయానంద్ తదితరులు హాజరయ్యారు. విపత్తు నిర్వహణ, వ్యవసాయం, జలవనరుల శాఖ ఉన్నతాధికారులు కూడా ఈ అత్యవసర సమీక్షలో పాల్గొన్నారు. వాతావరణ శాఖ సూచనల మేరకు రాగల రెండు మూడు రోజుల పాటు రాష్ట్రంలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో అప్రమత్తత చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశాలు జారీ చేశారు. కృష్ణా నదీ పరివాహక ప్రాంతంలో వాగులు వంకల నుంచి వచ్చే ఆకస్మిక వరద ప్రవాహాలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ దిగువన ఉన్న ప్రాంతాలకు సమాచారం ఇవ్వాలని సూచించారు. కృష్ణా నదిలో రేపటికల్లా 5 లక్షల క్యూసెక్కుల వరద నీరు వచ్చే అవకాశం ఉందని అధికారులు సీఎంకు వివరించారు. ప్రస్తుతం ప్రకాశం బ్యారేజీ నుంచి 35 గేట్లు ఎత్తి 3.09 లక్షల క్యూసెక్కుల నీరు దిగువకు విడుదల చేస్తున్నామని తెలిపారు. కాలువలకు 5 వేల క్యూసెక్కుల మేర నీరు విడిచిపెట్టినట్టు అధికారులు సీఎంకు తెలిపారు. దీనిపై స్పందించిన సీఎం ప్రకాశం బ్యారేజికి దిగువన ఉన్న ప్రాంతాల ప్రజల్ని అప్రమత్తం చేయాలని, లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు ఏర్పాట్లు చేయాలని సూచించారు. మరోవైపు ఎగువన నాగార్జునసాగర్, పులిచింతల గేట్లను కూడా ఎత్తినట్టు అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. పట్టణ ప్రాంతాల్లో రోడ్లు, లోతట్టు ప్రాంతాల్లో నిలిచిన నీటిని తక్షణం

2 లో..

## దివ్యాంగురాలిపై గ్యాంగ్ రేప్



మన గళం డెస్క్ : ఉత్తరప్రదేశ్‌లోని బల్రాంపూర్ జిల్లాలో అత్యంత అమానవీయ ఘటన జరిగింది. చెవిటి, మూగ, మానసిక దివ్యాంగురాలిని .. కొందరు ఉన్మాదులు రేప్ చేశారు. ఆ అత్యాచార ఘటనకు చెందిన ఓ వీడియో రిలీజైంది. బైక్‌పై వెంటపడి మరీ ఆ మానసిక దివ్యాంగురాలిని గ్యాంగ్ రేప్ చేశా రు. సీసీటీవీ ఆధారంగా ఇద్దర్ని గుర్తించి

2 లో..



## ఓటమి భయంతోనే టీడీపీ అరాచకాలు


**- పులివెందుల జడ్పీటీసీ ఉపఎన్నికపై వైఎస్ జగన్ తీవ్ర ఆరోపణలు**

మన గళం, అమరావతి : పులివెందుల జడ్పీటీసీ ఉపఎన్నిక సందర్భంగా అధికార తెలుగుదేశం పార్టీ అక్రమాలకు, దౌర్జన్యాలకు పాల్పడిందని వైసీపీ అధినేత వైఎస్ జగన్ తీవ్రస్థాయిలో ఆరోపించారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ, ఎన్నికల్లో గెలవడం కోసం టీడీపీ నేతలు పోలీసులను, మంత్రులను అడ్డం పెట్టుకుని రౌడీయిజం చేస్తున్నారని విమర్శించారు. ఈ ఘటనలకు సంబంధించిన కొన్ని వీడియో ఫుటేజ్‌లను ఆయన మీడియా ముం దు ప్రదర్శించారు. పులివెందుల డీఎస్పీ ఒకరు

2 లో..

## అప్రమత్తమైన ప్రభుత్వం

**- లోతట్టు ప్రాంత ప్రజలను ఎప్పటికప్పుడూ అప్రమత్తం చేయాలి**



మన గళం, అమరావతి : ఒక వైపు ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలు. మరోవైపు బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా.. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అప్రమ త్తమైంది. అందులోభాగంగా బుధవారం సచివాల యంలో ఉన్నతాధికారులతో రాష్ట్ర హెూమ్, విప త్తుల నిర్వహణ శాఖ మంత్రి వంగలపూడి అనిత ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. అల్పపీడన ప్రభావంతో రేపు.. అంటే గురువారం కోస్తా జిల్లాల్లో పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరిం చిందన్నారు. ఈ నేపథ్యంలో జిల్లాల్లో కంట్రోల్ రూమ్స్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అలాగే క్షేత్రస్థాయిలో ప్రజలకు అందుబాటులో ఉండాలం టూ అధికారులకు సూచించారు. వర్ష ప్రభావ ప్రాంతాల్లోని ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఒక వేళ.. ఎటువంటి పరిస్థితులు ఎదురైనా వాటిని ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని అధికార యంత్రాంగానికి ఆమె కీలక సూచనలు చేశారు.

ఇక సహాయక చర్యల కోసం ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలు సిద్ధంగా ఉండాలన్నారు. అయితే ప్రమాదకరంగా ఉన్న హెూర్డింగ్స్, నెలకూలిన వృక్షాలను వెంటనే తొలగించాలని వారికి సూచించారు. విజయవాడలో ప్రకాశం బ్యారేజి వద్ద ఇన్ ఫ్లో, ఔట్ ఫ్లో 3,19,133 క్యూసెక్కులుగా ఉందని వివరించారు. వరద ప్రవాహం కారణంగా.. మొదటి

2 లో..



## ఉగ్రవాదంపై మీ బుద్ధి మారేవరకు నో వాటర్

**పాకిస్తాన్‌కు తేల్చి చెప్పేసిన భారత్**

మన గళం, న్యూఢిల్లీ : భారత్‌పై పాక్ ఉగ్రవాద దాడుల నేపథ్యంలో పాకిస్తాన్‌కు సింధూ జలాలను ఆపేస్తూ.. ఆపరేషన్ సింధూర్ సందర్భంగా భారత ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. దీనిపై ఓ వైపు పాక్ ఆర్మీ చీఫ్ మునీర్,

2 లో..

## అమరావతిలో బసవతారకం హాస్పిటల్‌కు శంకుస్థాపన



మన గళం, అమరావతి : అమరావతి రాజధానిలో మరో మైలురాయి. తుళ్లూరులో బసవతారకం ఇండో-అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ కొత్త అత్యాధునిక క్యాన్సర్ కేర్ క్యాంపస్ శంకుస్థాపన బుధవారం జరిగింది. అమరావతిలో బసవతారకం క్యాన్సర్ హాస్పిటల్ నిర్మాణం కోసం.. నందమూరి బాలకృష్ణ భూమి పూజ చేశారు. ఈ శంకుస్థాపన కార్యక్రమంలో నారా బ్రాహ్మిణి సహా.. పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.. 25 ఏళ్ల సేవా వారసత్వం కలిగిన బసవతారకం సంస్థ, ఇప్పుడు రాజధాని అమరావతి విస్తరణతో అడుగులు వేసింది.

2 లో..


## జిల్లాల పునర్వ్యవస్థీకరణపై మంత్రుల పర్యటన



మన గళం, అమరావతి : ఏపీ సచివాలయంలో కేబినెట్ సబ్‌కమిటీ సమావేశం ముగిసింది. సమావేశంలో జిల్లాల పునర్వ్యవస్థీకరణ సమస్యల పరిష్కారంపై చర్చ జరిగినట్లు మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. చర్చలో భాగంగానే జిల్లాల, మండలాల, గ్రామల సరిహద్దుల మార్పులపై పలు కీలక నిర్ణయాలు తీసుకున్నట్లు మంత్రి వెల్లడించారు. గత వైసీపీ ప్రభుత్వం 26 జిల్లాల విభజన ప్రక్రియను అస్తవ్యస్తం చేసిందని మంత్రి అనగాని ఆరోపించారు. గత ప్రభుత్వం తొందరపాటు తనంలో విభజన చేపట్టిందని విమర్శించారు. గత నాయకుల ఒత్తిళ్లతో అధికారులు ప్రజాభిప్రాయం మేరకు

2 లో..

## భారత పౌరసత్వం పొందకముందే ఓటర్ల జాబితాలో సోనియా పేరు : బీజేపీ




మన గళం, న్యూఢిల్లీ : దేశంలో ఓట్ల చోరీ వ్యవహారం దుమారం రేపుతోంది. బీజేపీ, కేంద్ర ఎన్నికల సంఘం కుమ్మక్కై ఎన్నికల్లో భారీ మోసానికి పాల్పడ్డాయని కాంగ్రెస్ అగ్ర నేత, లోక్‌సభలో ప్రధాన ప్రతిపక్షనేత రాహుల్‌గాంధీ

2 లో..

## దివ్యాంగురాలి గ్యాంగ్ రేప్



అరెస్టు చేశారు. ఇద్దరు నిందితుల్ని అంకుర్ వర్మ, హర్షిత్ పాండేగా గుర్తించారు. నేరానికి పాల్పడినట్లు ఆ ఇద్దరూ అంగీకరించినట్లు ఎస్పీ వికాశ్ కుమార్ తెలిపారు. కామాంధులు వెంటబడుతున్న ఘటనకు చెందిన 16 సెకన్ల వీడియో ఫూటేజ్‌ను పోలీసులు రిలీజ్ చేశారు. పాదరక్షకాలు లేకుండానే ఆమె పరుగుతీస్తూ కనిపించింది. వెలుతురు మసకబారిన రూట్లో ఆమె పరుగెత్తింది. మోటరు సైకిళ్లపై కొందరు యువకులు ఆమెను వెంబడించారు. అయితే ఆ అమ్మాయికి చెందిన సోదరుడు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఈ ఘటన వెలుగులోకి వచ్చింది. కొత్వాలి దేహత్ పోలీసు స్టేషన్‌లో కేసు బుక్ చేశారు. సోమవారం ఎఫ్ఐఆర్ నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు ఎస్పీ తెలిపారు. ఆ అమ్మాయి పరుగెత్తిన రూట్‌ను క్షుణ్ణంగా పరిశీలించినట్లు పోలీసులు తెలిపారు. సీసీటీవీ ఫూటేజ్ ఆధారంగా నిందితులను అంకుర్ వర్మ, హర్షిత్ పాండేలను గుర్తించారు. మేనమామ ఇంటి నుంచి స్వంత ఇంటికి వెళ్తున్న సమయంలో.. కొందరు వ్యక్తులు బైక్‌పై వచ్చి ఆ మహిళపై దాడికి పాల్పడ్డారు. నిర్మానుష ప్రదేశంలో ఆమెను రేప్ చేసినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. దాడి జరిగిన ప్రదేశాన్ని పరిశీలించామని, బాధితురాలిని వైద్య పరీక్షలకు పంపినట్లు అదనపు ఎస్పీ విశాల్ పాండే తెలిపారు.

## ఉగ్రవాదంపై మీ బుద్ధి మారేవరకు నో వాటర్

మాజీ మంత్రి బిలావల్ భుట్టో బెదిరింపులకు పాల్పడుతుండగా..మరోవైపు తమకు నీటిని విడుదల చేయాలని ఆ దేశ విదేశాంగ శాఖ భారత్‌ను వేడుకుంటోంది. పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత పాక్‌కు నిలిపివేసిన సింధూ జలాల సరఫరాను తిరిగి పునరుద్ధరించాలని ఆ దేశ విదేశాంగ శాఖ తాజాగా భారత్‌ను కోరింది. ఈ ఒప్పందాన్ని నమ్మకంగా, న్యాయబద్ధంగా కొనసాగించాలని కోరుతున్నట్లు తెలిపింది. అయితే ఇప్పటికే తీర్పును తిరస్కరిస్తున్నట్టు భారత్ ప్రకటించింది. మొన్న పాకిస్తాన్ సైన్యాధిపతి అసీం మునీర్ భారత్‌పై అణు హెచ్చరికలు చేస్తూ.. నోరు పారేసుకున్నాడు. భారత్ అనేది హైవేపై వస్తున్న ఒక మెర్సిడెస్ కారులాంటిది. కానీ.. పాకిస్థాన్ మాత్రం కంకరతో నిండిన ఓ డంప్ లారీలాంటిది. ఒకవేళ కారు వచ్చి లారీని ఢీకొంటే ఎవరికి నష్టం? అని మునీర్ తన ప్రసంగంలో పేర్కొన్నాడు. ఇక ఆ దేశ విదేశాంగ శాఖ మాజీ మంత్రి బిలావల్ భుట్టో సైతం భారత్‌పై పిరికిపంద ప్రేలాపనలు చేశాడు. సింధూ జలాల ఒప్పందం నిలిపివేత కొనసాగితే.. యుద్ధం గురించి ఆలోచించడం తప్ప మరో మార్గం లేదని ఉత్తర కుమార ప్రగల్భాలు పలికాడు. అటు పాక్ ఆర్మీ చీఫ్, ఆ దేశ మాజీ మంత్రి బిలావల్ భుట్టోలు.. యుద్ధం, అణ్వస్త్రాలు అంటూ మైకుల ముందు రెచ్చిపోతుంటే.. మరో వైపు నీటిని విడుదల చేయండి మహా ప్రభో అంటూ భారత్‌ను పాక్ విదేశాంగ శాఖ అభ్యర్థిస్తోంది. పాక్ కపట నాటకాలకు ఇది అద్దం పడుతోంది. అందితే జుట్టు, అందకపోతే కాళ్లు అనే దాని మనస్తత్వాన్ని తెలియజెబుతున్నాయి అంటున్నారు నిపుణులు..

## భారత పౌరసత్వం పొందకముందే ఓటర్ల జాబితాలో సోనియా పేరు : బీజేపీ

కొద్ది రోజులుగా సంచలన ఆరోపణలు చేస్తున్న విషయం తెలిసిందే. ఈ ఆరోపణలను బీజేపీ తిప్పి కొట్టింది. ఈ మేరకు కాంగ్రెస్ అగ్రనాయకురాలు సోనియా గాంధీని లక్ష్యంగా చేసుకుని హస్తం పార్టీపై విరుచుకుపడింది. సోనియా గాంధీ భారత పౌరసత్వం పొందకముందే ఓటర్ల జాబితాలో ఆమె పేరు ఉందని ఆరోపించింది. ఈ మేరకు బీజేపీ ఐటీ సెల్ చీఫ్ అమిత్ మాలవీయ సోషల్ మీడియా వేదికగా పెట్టిన పోస్టు దేశ రాజకీయాల్లో సంచలనం రేపుతోంది. భారత పౌరసత్వం పొందడానికి మూడేళ్ల ముందు ఎన్నికల జాబితాలో సోనియా గాంధీ పేరు ఉందని మాలవీయ తెలిపారు. విదేశీ పౌరురాలైన సోనియా గాంధీ పేరును భారత ఓటర్ల జాబితాతో చేర్చి కాంగ్రెస్ అనేక ఉల్లంఘనలకు పాల్పడిందని మండిపడ్డారు. ఈ మేరకు 1980 నాటి ఢిల్లీ ఓటర్ల జాబితాకు సంబంధించిన ఒక చిత్రాన్ని ఆయన 'ఎక్స్' లో పోస్ట్ చేశారు. ఆ జాబితాలో సోనియా గాంధీ పేరు స్పష్టంగా ఉందని, ఒక విదేశీ పౌరురాలికి ఇది ఎలా సాధ్యమైంది..? అంటూ ప్రశ్నించారు. ఇది నిబంధనలకు పూర్తిగా విరుద్ధమని, తీవ్రమైన తప్పిదమని ఆయన పేర్కొన్నారు. ఇటలీలో జన్మించిన సోనియా గాంధీ 1968లో రాజీవ్ గాంధీని వివాహం చేసుకున్నారు. ఆ తర్వాత 1983 ఏప్రిల్ 30న ఆమె భారత పౌరసత్వాన్ని అధికారికంగా స్వీకరించారు. అయితే, పౌరసత్వం పొందడానికి మూడేళ్ల ముందే అంటే 1980లోనే ఆమె పేరు ఓటర్ల జాబితాలో ఉంది. అయితే, ఈ విషయంపై 1982లో నిరసనలు వ్యక్తమవ్వడంతో ఆమె పేరును తొలగించారు. 1983 జనవరిలో తిరిగి చేర్చారు. ఆ ఏడాది ఏప్రిల్ 30న ఆమెకు భారత పౌరసత్వం మంజూరయినట్లు మాలవీయ తన ఎక్స్ ఖాతాలో వివరించారు.

## జిల్లాల పునర్వ్యవస్థీకరణపై మంత్రుల పర్యటన

పనిచేయలేదని ఆయన స్పష్టం చేశారు. ఇప్పుడు ప్రజా సమస్యల పరిష్కారానికే ను ప్రభుత్వం ఏర్పాటు చేసిందని చెప్పుకొచ్చారు. ఈ నెల 29, 30న మంత్రులు 2 బృందాలుగా విడిపోయి జిల్లాల్లో పర్యటిస్తారని మంత్రి అనగాని స్పష్టం చేశారు. 13 ఉమ్మడి జిల్లాల హెడ్ క్వార్టర్లలో ప్రజలతో, ప్రజాప్రతినిధులతో సమావేశాలు నిర్వహిస్తారని వివరించారు. సెప్టెంబర్ 2 నాటికి గ్రీవెన్స్ పూర్తిచేస్తామని చెప్పారు. జిల్లాల పర్యటనల అనంతరం అన్ని అంశాలపై సమగ్రంగా చర్చించి.. సీఎం చంద్రబాబుకు నివేదిక అందిస్తామని మంత్రి అనగాని వెల్లడించారు.

## తీర్పును పరిశీలిస్తాం

సుప్రీంకోర్టు స్పందించింది. ఈ విషయంలో ప్రజల భద్రతకు, మూగజీవాల హక్కులకు మధ్య కచ్చితమైన సమతుల్యత సాధించాల్సిన అవసరం ఉందని స్పష్టం చేసింది. వీధికుక్కల సమస్యకు భావోద్వేగాలతో కాకుండా హేతుబద్ధమైన పరిష్కారం కనుగొనాలని భారత ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) జస్టిస్ బీఆర్ గవాయ్ నేతృత్వంలోని ధర్మాసనం అభిప్రాయపడింది. వీధికుక్కల దాడులు, వాటి నియంత్రణకు సంబంధించిన పలు పిటిషన్లపై సుప్రీంకోర్టు విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ మాట్లాడుతూ, "సమాజంలో వీధికుక్కలకు ఆహారం పెట్టే జంతు ప్రేమికులు ఉన్నారు, అదే సమయంలో వాటిని చూసి భయపడే సామాన్య ప్రజలూ ఉన్నారు. ఈ సమస్యకు పరిష్కారం కనుగొనేటప్పుడు ఇరువర్గాల వాదనలను పరిగణనలోకి తీసుకోవాలి" అని అన్నారు. సమస్య తీవ్రతను తాము గుర్తిస్తున్నామని, దీనికి ఒక ఆచరణాత్మకమైన పరిష్కారం కనుగొనడమే లక్ష్యమని తెలిపారు. కొన్ని ప్రాంతాలలో వీధికుక్కలు ప్రజలపై, ముఖ్యంగా పిల్లలపై దాడులకు పాల్పడుతున్న ఘటనలు ఆందోళన కలిగిస్తున్నాయని ధర్మాసనం పేర్కొంది. అయితే, వాటిని విచక్షణారహితంగా చంపడం కూడా పరిష్కారం కాదని స్పష్టం చేసింది. జంతు జనన నియంత్రణ (ఏబీసీ) నిబంధనలను సమర్థవంతంగా అమలు చేయడంలో స్థానిక సంస్థల పాత్ర కీలకమని గుర్తుచేసింది. ఈ సమస్యను మానవ-జంతు సంఘర్షణగా చూడకుండా, ఇద్దరికీ ఆమోదయోగ్యమైన మార్గాన్ని అన్వేషించాలని సూచించింది. ఈ అంశంపై ఒక సమగ్రమైన పరిష్కార మార్గాన్ని కనుగొనేందుకు ప్రయత్నిస్తామని చెబుతూ, తదుపరి విచారణను వాయిదా వేసింది. ఈ వివాదానికి శాశ్వత పరిష్కారం చూపే దిశగా కోర్టు చేసిన వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.

## అప్రమత్తంగా ఉండండి



తొలగించేందుకు చర్యలు చేపట్టాలని సీఎం ఆదేశించారు.

**– వరద నీటిని సద్వినియోగం చేయండి**

ఎగువ నుంచి వస్తున్న నీటిని సద్వినియోగం చేసుకునేలా రోజుకు నాలుగు టీఎంసీల చొప్పున తరలించి సోమశిల, కండలేరు ప్రాజెక్టులను నింపాలని సీఎం ఆదేశించారు. వరద నీటిని వృధాగా సముద్రంలోకి పోనీయకుండా సద్వినియోగం చేసుకునేలా సమర్ధ నీటి నిర్వహణ చేయాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. మైలవరం సహా ఎగువ ప్రాంతాల్లో కురిసిన వర్షం బుడమేరు, వెలగలేరులకు పెద్ద ఎత్తున వస్తోందని.. ఈ నీరు కృష్ణా నదిలోకి డిశ్చార్జి చేస్తున్నట్టు తెలిపారు. బుడమేరు డైవర్షన్ ఛానల్ పనులు కూడా యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తున్నట్టు వివరించారు. వరద నిర్వహణా పనుల్లో భాగంగా రూ.40 కోట్లతో బుడమేరు-వెలగలేరు యూటీ నిర్మాణాన్ని చేపట్టేందుకు ముఖ్యమంత్రి అనుమతి మంజూరు చేశారు.

**– గండ్లు పడకుండా గట్లు పటిష్ట పర్చాలి**

మరోవైపు భారీవర్షం కారణంగా కొండవీటి వాగు, పాల వాగులకు వస్తున్న నీటిని కృష్ణా నదిలోకి నాలుగు పంపుల ద్వారా నీటిని ఎత్తి పోస్తున్నామని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. వర్షకాల సీజన్ లో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న కాలువల్లో నీటి ప్రవాహాలు సక్రమంగా వెళ్లేందుకు వీలుగా గుర్రపు డెక్క, తూడును తొలగించాలని ముఖ్యమంత్రి జలవనరులశాఖ అధికారులను ఆదేశించారు. యుద్ధ ప్రాతిపదికన ఈ పనులు చేపట్టాలని స్పష్టం చేశారు. అలాగే కాలువలు, చెరువులకు గండ్లు పడకుండా గట్లను పటిష్టం చేయాలని సీఎం సూచించారు. జిల్లాల్లో వర్షాల పరిస్థితిపై ఎప్పటికప్పుడు జిల్లా కలెక్టర్లు కూడా అప్రమత్తంగా ఉండి రైతులకు తక్షణ సమాచారం ఇవ్వాలని సీఎం ఆదేశించారు.

## ఓటమి భయంతోనే టీడీపీ అరాచకాలు

'కాల్చి పారేస్తా నా కొ..!' అంటూ తమ పార్టీ కార్యకర్తలను బెదిరించారని జగన్ ఆరోపించారు. ఇందుకు సంబంధించిన వీడియోను ఆయన ప్లే చేసి చూపించారు. ప్రజాస్వామ్యంలో ఎన్నికలు జరుగుతుంటే, ఓ అధికారి ఇలాంటి భాష వాడటం దారుణమని ఆయన మండిపడ్డారు. దీనికితోడు, పులివెందుల పట్టణంలోని వైసీపీ ఎమ్మెల్యే కార్యాలయానికి డీఐజీ కోయ ప్రవీణ్ వెళ్లి హడావిడి సృష్టించారని ఆరోపించారు. మరో ఘటనలో, రాయచోటి ఎమ్మెల్యే, మంత్రి రామప్రసాద్ రెడ్డికి సంబంధం లేకపోయినా ఒంటిమిట్ట మండలంలోని చిన్నకొత్తపల్లె గ్రామానికి వెళ్లి పోలింగ్ బూత్‌లో రౌడీయిజం చేశారని జగన్ విమర్శించారు. మంత్రి సమక్షంలోనే తమ ఏజెంట్లను బూత్‌ల నుంచి బయటకు లాగి, వారిపై దాడి చేశారని ఆరోపించారు. తుమ్మలపల్లి గ్రామంలో జమ్మలమడుగు నియోజకవర్గానికి చెందిన టీడీపీ నేత భూపేశ్ రెడ్డి పీఏ సుదర్శన్ రెడ్డి దొంగ ఓట్లు వేయించడానికి ప్రయత్నించారని, ఓటర్ల స్లిప్పులు పంచుతూ కెమెరాకు చిక్కారని తెలిపారు.

ప్రజల మద్దతుపై నమ్మకం లేకపోవడం వల్లే చంద్రబాబు ఇలాంటి దౌర్జన్యపూరిత చర్యలకు పాల్పడుతున్నారని జగన్ దుయ్యబట్టారు. ప్రజలు తమకు ఓటు వేయరనే భయంతోనే టీడీపీ నేతలు ఎన్నికల ప్రక్రియను అపహాస్యం చేస్తున్నారని అన్నారు. 2017లో నంద్యాల ఉపఎన్నికలో కూడా టీడీపీ ఇదే తరహాలో అధికార దుర్వినియోగానికి పాల్పడిందని ఆయన గుర్తుచేశారు. నిజంగా ప్రజలకు మంచి చేసి ఉంటే, ఇలాంటి అక్రమాలకు దిగాల్సిన అవసరం ఏముందని ఆయన చంద్రబాబును ప్రశ్నించారు.

## అప్రమత్తమైన ప్రభుత్వం

ప్రమాద హెచ్చరిక వరకు నీరు చేరే అవకాశం ఉందన్నారు. నదీ పరివాహక ప్రాంత ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఇక ప్రమాద ప్రాంతా ల్లో తప్పని సరిగా హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయాలన్నారు. లోతట్టు ప్రాంత ప్రజలను ఎప్పటికప్పుడూ అప్రమత్తం చేయాలని సూచించారు. హోర్డింగ్స్, శిధిలావస్థలో ఉన్న భవనాలు, గోడలు, చెట్ల వద్ద ఉండరాదని ఈ సందర్భంగా ప్రజలకు మంత్రి అనిత సూచించారు. మరోవైపు భారీ వర్షాలు, అల్ప పీడనం ఏర్పడిన వేళ.. సోషల్ మీడియాలోని వదంతులను నమ్మవద్దంటూ ప్రజలకు ఆమె కీలక సూచన చేశారు. చాలా అప్రమత్తంగా ఉండాలని వారికి సూచించారు. ఈ సమీక్షా సమావేశంలో విపత్తుల నిర్వహణ శాఖ ప్రత్యేక కార్యదర్శి జి. జయలక్ష్మీ, డైరెక్టర్ ప్రఖర్ జైన్, కోస్తా జిల్లాల కలెక్టర్లతోపాటు వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## అమరావతిలో బసవతారకం హాస్పిటల్‌కు శంకుస్థాపన

అధునాతన క్యాన్సర్ కేర్ సెంటర్‌తో పాటు రెండు దశల్లో రీసెర్చ్ సెంటర్ ను కూడా ఏర్పాటు చేయనుంది.

**– రాజధానిలో నిర్మాణాల కొత్త ఊపు..**

రాజధాని అమరావతిలో తొలి దశ పనులు మళ్లీ ఊపందుకున్నాయి. ఎమ్మెల్యేలు, మంత్రు లు, జడ్జీలు, ఆల్ ఇండియా సర్వీసెస్ అధికారుల నివాస భవనాల నిర్మాణం వేగం. రూ.55 వేల కోట్ల విలువైన పనులు ప్రారంభం కానున్న వాతావరణంలో, తుళ్లూరులో జరిగిన ఈ శంకుస్థాపన ప్రత్యేక ప్రాధాన్యం సంతరించుకుంది. 21 ఎకరాల విస్తీర్ణం. రెండు దశల్లో అభివృద్ధి. సమగ్ర క్యాన్సర్ చికిత్స, పరిశోధన, రోగి కేంద్రీకృత సంరక్షణ ప్రధాన లక్ష్యం. అత్యాధునిక వైద్య సాంకేతికత, బహుళ వైద్య విభాగాల సమన్వయంతో ప్రపంచ స్థాయిలో నిర్మించనున్నారు.



## ఆక్వాకల్చర్ కమిటీ తొలి సమావేశం

మన గళం, అమరావతి : రాష్ట్ర వ్యవసాయ, మత్స్యశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అధ్యక్షతన ఇవాళ(బుధవారం) సచివాలయంలో ఆక్వాకల్చర్ ఎగ్జిక్యూటివ్ కమిటీ తొలి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పలు కీలక నిర్ణయాలను తీసుకున్నారు. ఈ మేరకు రాష్ట్రంలోని అన్ని ఆక్వాకల్చర్ యూనిట్లు తప్పనిసరిగా రిజిస్టర్ కావాలని అచ్చెన్నాయుడు ఆదేశించారు. లైసెన్స్ జారీ ప్రక్రియను సులభతరం చేయాలని అధికారులకు సూచించారు. రిజర్వాయర్లలో కేజ్ కల్చర్ ద్వారా రూ. 5 లక్షల టన్నుల చేపల ఉత్పత్తి పెంపు లక్ష్యంగా ప్రణాళికలు రూపొందించినట్లు మంత్రి అచ్చెన్నాయుడు చెప్పారు. ఇది రాష్ట్ర మత్స్యరంగ అభివృద్ధి, సుస్థిరమైన అక్వాకల్చర్, రైతుల ఆదాయ పెంపు, దేశీయ మార్కెట్ బలోపేతం వంటి లక్ష్యాలకు తోడ్పడుతుందని పేర్కొన్నారు. అలాగే.. రొయ్యల రైతులకు కూటమి ప్రభుత్వం నుండి సంపూర్ణ మద్దతు, ధరల స్థిరీకరణ ఉటుందని చెప్పుకొచ్చారు.

ఆక్వా రైతులకు మేలు జరిగేలా సుంకాల భారంపై సీఎం చంద్రబాబు నాయుడు కేంద్ర ప్రభుత్వంతో సంప్రదింపులు జరుపుతున్నారని అచ్చెన్నాయుడు తెలిపారు. సుంకం తక్కువ ఉన్న దేశాలకు రొయ్యలను ఎగుమతి చేస్తే రైతులకు నష్టం వాటిల్లదని పేర్కొన్నారు. అలాగే.. చేపల ఎదుగుదలకు చికెన్ వ్యర్థాలను చేపల చెరువలకు తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. చెరువుల యజమానులపై కేసులు కూడా నమోదు చేస్తామని స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వం మత్స్యరంగ అభివృద్ధికి పాటుపడుతుందని అచ్చెన్నాయుడు ధీమా వ్యక్తం చేశారు.

గురువారం
14 - 08 - 2025
మా కలం.. మీ గళం..
మన గళం
దిన పత్రిక

## అధికార యంత్రాంగం అప్రమత్తం కావాలి

- రిజర్వాయర్లు,చెరువులు, లోతట్టు ప్రాంతాలు, పాత బ్రిడ్జీలను పరిశీలించండి
- వ్యాధులు ప్రబలకుండా పారిశుధ్య చర్యలు చేపట్టాలి
- జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా




మనగళం, కర్నూలు సిటీ : జిల్లాలో అధికంగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో అధికార యంత్రాంగం అప్రమత్తం కావాలని జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా ఆదేశించారు. ఈమేరకు బుధవారం సబ్ కలెక్టర్ ఆర్డీవోలు తహసీల్దార్లు, ఎంపిడిఓ లు, ఇరిగేషన్ అధికారులతో జిల్లా కలెక్టర్ టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రెండు మూడు రోజులుగా అధిక వర్షపాతం నమోదయిందన్నారు. జూన్, జూలైలో సాధారణ వర్షపాతం నమోదు కాగా, ఆగస్టులో ఇప్పటివరకు 146.5 మి.మీ తో 27.8% అధిక వర్షపాతం నమోదయిందన్నారు. వచ్చే రెండు మూడు రోజుల్లో కూడా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున, అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని, ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. రిజర్వాయర్లు,చెరువులు, లోతట్టు ప్రాంతాలు, పాత బ్రిడ్జి లు పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. అవసరమైన చోట ప్రమాదాలు జరుగకుండా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. సుంకేసుల, గాజుల దిన్నె, పందికోన రిజర్వాయర్లను పరిశీలించాలని సబ్ కలెక్టర్,ఆర్డీవోలను ఆదేశించారు. లోతట్టు ప్రాంతాల్లో నీరు నిల్వ ఉన్న చోట మోటార్లతో తొలగించాలన్నారు. దోమల నివారణకు స్ప్రేయింగ్, ఇతర పారిశుధ్య చర్యలు తీసుకోవాలని డీపీఓను ఆదేశించారు. వర్షాలు ఎక్కువగా వచ్చి పిల్లలు పాఠశాలలకు వెళ్లలేని పరిస్థితుల్లో సెలవు ప్రకటించేలా చర్యలు తీసుకోవాలని డీఈఓ ను ఆదేశించారు. ఎక్కడైనా పాత ఇళ్లు ఉంటే, అందులో నివాసం ఉన్న వారిని అప్రమత్తంచేసి తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా వచ్చే వారం పల్లెకు పోదాం కార్యక్రమం సందర్భంగా స్పెషల్ ఆఫీసర్లు గ్రామాలను సందర్శించి, పారిశుధ్యం, తాగునీరు, అంగన్వాడీలు, స్కూల్స్, తదితర అన్ని అంశాలపై తనిఖీ చేస్తారని, మండల, గ్రామ స్థాయి అధికారులు సిద్ధంగా ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. టెలి కాన్ఫరెన్స్ లో ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, ఆర్డీవోలు సందీప్ కుమార్, భరత్ నాయక్, డీపీఎం అనుపమ, జల వనరుల శాఖ ఎస్ ఈ బాల చంద్రా రెడ్డి, గ్రామీణ నీటి సరఫరా శాఖ ఎస్ ఈ నాగేశ్వరరావు, డీపీఓ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## రెగ్యులర్ వైస్ ఛాన్స్ లర్ ను నియమించాలి

మనగళం, కర్నూలు సిటీ : జిల్లాలో ఏర్పడిన క్లస్టర్ యూనివర్సిటీకి రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్ లో నిధులు కేటాయించి యూనివర్సిటీ అభివృద్ధికి దోహదపడాలని, రెగ్యులర్ వైస్ ఛాన్స్ లర్ ను నియమించాలి ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రంగప్ప డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక ఎస్ఎఫ్ఐ ఆఫీసులో ఏర్పాటు చేసిన సమావేశం వారు మాట్లాడారు. సిల్వర్ జూబ్లీ, కేవీఆర్, ఫర్ మెన్ డిగ్రీ కళాశాలలను అనుసంధానంగా క్లస్టర్ యూనివర్సిటీ యాక్ట్ - 2020 చేయటం... వీసీ, రిజిస్టర్ పోస్టులు తప్ప మిగతా ఏ ఒక్క పోస్టు కూడ భర్తీ చేయలేదన్నారు. జగన్నాథ్ గట్టుపైన నిర్మిస్తున్న భవనాలు అసంపూర్తిగానే మిగిలాయిని, వాటిని పూర్తి చేయడంలో గత వైసీపీ, ప్రస్తుత కూటమి ప్రభుత్వం విఫలం చెందాయని అన్నారు. చాలామంది విద్యార్థులు డిగ్రీ పూర్తవుగానే ఉన్నత విద్య కోసం ఇంకా ఇతర జిల్లాలకు వలసలకు వెళ్తున్నారని, దాన్ని దృష్టిలో పెట్టుకుని తక్షణమే క్లస్టర్ యూనివర్సిటీ భవనాలను పూర్తి చేయాలన్నారు. అదేవిధంగా ఖాళీగా ఉన్న అధ్యాపక పోస్టులను భర్తీ చేసి సెల్ ఫైనాన్స్ కోర్సులను విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు అమర్, నగరం నాయకులు యోగి, మనోహర్, చిన్న తదితరులు పాల్గొన్నారు.




# కోల్డ్ స్టోరేజ్ ఏర్పాటుకు భూమిని గుర్తించండి

- రైతు సేవా కేంద్రాల్లో యూరియా ఖచ్చితంగా అందుబాటులో ఉండాలి
- జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

మనగళం, కర్నూలు కలెక్టరేట్ : వరల్డ్ లార్జెస్ట్ గ్రెన్ స్టోరేజ్ ప్లాన్ కింద ప్రతి మండల%శీ%లో కోల్డ్ స్టోరేజ్ యూనిట్ ఏర్పాటుకు రెండెకరాల ప్రభుత్వ భూమిని గుర్తించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాలులో డిస్ట్రిక్ట్ కో ఆపరేటివ్ డెవలప్మెంట్ కమిటీ సమావేశాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భూమిని గుర్తించే అంశంలో తహసీల్దార్లతో కో ఆర్డినేట్ చేసుకోవాలని జిల్లా సహకార శాఖ అధికారిని ఆదేశించారు. జిల్లాలో ఉన్న పీఏసీ కేంద్రాల్లో ఏర్పాటు చేసిన పీఎం జన ఔషధీ కేంద్రాల గురించి ప్రజల్లో అవగాహన కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. పీహెచ్ సీ మెడికల్ ఆఫీసర్ లతో కో ఆర్డినేట్ చేసుకొని ప్రజలకు జన ఔషధీ కేంద్రాలలో తక్కువ ధరకు మందులు అందుబాటులో ఉంటాయని తెలిసే విధంగా చూడాలన్నారు. పీఏసీ కేంద్రాల్లో యూరియా విక్రయాలపై తనిఖీ చేయాలని కలెక్టర్ జిల్లా సహకార శాఖ అధికారిని ఆదేశించారు. అన్ని రైతు సేవా కేంద్రాల్లో యూరియా ఖచ్చితంగా అందుబాటులో ఉండాలని కలెక్టర్ జిల్లా వ్యవసాయ శాఖ అధికారిని ఆదేశించారు. ఫేజ్ 1 లో శాంక్షన్ అయిన మల్టీ పర్పస్ ఫెసిలిటీ సెంటర్ గో డౌన్ ల నిర్మాణాలు 25 శాతం కంటే తక్కువ జరిగిన గో డౌన్ లు 16 ఉన్నాయన్నాయని, వీటిని త్వరితగతిన పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు.



సమావేశంలో జాయింట్ కలెక్టర్ డా. బి.నవ్య, జిల్లా కో ఆపరేటివ్ అధికారి వెంకట కృష్ణ, డీసీసీబీ సీఈఓ రామాంజనేయులు, నాబార్డు డీడీఎం సుబ్బారెడ్డి, డీఆర్ డీ ఏ పీడీ రమణా రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## యూరియాను సరఫరా చేయాలి

మనగళం, కర్నూలు సిటీ : కర్నూలు జిల్లాలో ఖరీఫ్ సీజన్ ప్రారంభమైన నాటి నుండి ఈరోజు వరకు రైతులకు అవసరమైనంత యూరియాను సరఫరా చేయడంలో అధికారులు, కూటమి ప్రభుత్వం ఘోరంగా వైఫల్యం చెందిందని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి పంపన గౌడ్, సీపీఐ మండల కార్యదర్శి గిడ్డయ్య, రైతు సంఘం తాలూకా కార్యదర్శి శాంతన్న విమర్శించారు. ప్రభుత్వం యూరియా కృత్రిమ కొరతను నివారించి రైతులను ఆదుకోవాలని కోరారు. రైతులందరికీ ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే యూరియాను సరఫరా చేయాలని వారు డిమాండ్ చేశారు. కొందరు గోడౌన్ లో నుండి యూరియాను అమ్ముకుంటున్నారని,సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపించారు. యూరియా కొరత కారకులైన వ్యాపారులపై క్రిమినల్ కేసులు పెట్టాలని డిమాండ్ చేశారు.

## ట్రాఫిక్ ఉల్లంఘనలపై ఫిర్యాదుల వెల్లువ

- నేను ట్రాఫిక్ మిత్ర కార్యక్రమానికి విశేష స్పందన
- జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్





మనగళం, కర్నూలు క్రైం : వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ బుధవారం హెచ్చరించారు. వారం రోజుల క్రితం జిల్లా ఎస్పీ ప్రారంభించిన " నేను ట్రాఫిక్ మిత్ర " కర్నూలు పోలీస్ వాట్సాప్ గవర్నెన్స్ సెల్ : 7777877722 కు మంచి స్పందన వస్తుందని తెలిపారు. వివిధ ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనల పై రాంగ్ పార్కింగ్, రాంగ్ రూట్, త్రిబుల్ రైడింగ్, సెల్ ఫోన్ డ్రైవింగ్ ల పై 19 ఫిర్యాదులు వచ్చాయని ఎస్పీ తెలిపారు. మీ ప్రాంతంలో ఎవరైనా ట్రాఫిక్ ఉల్లంఘనలకు పాల్పడితే అటువంటి వారి యొక్క ఫోటోలు, వీడియోలు తీసి నేను ట్రాఫిక్ మిత్ర కర్నూలు పోలీస్ వాట్సాప్ గవర్నెన్స్ సెల్ : 7777877722 కు పంపించాలని సూచించారు. ఫోటోలు, వీడియోలు పంపిన వ్యక్తుల పేర్లు గోప్యంగా ఉంచుతామని హామీ ఇచ్చారు. తమకు వచ్చిన ఫోటోలు, వీడియోలను కర్నూలు ట్రాఫిక్ పోలీసులు నిర్ధారణ చేసి కౌనెల్సింగ్ ఇవ్వడంతోపాటు జరిమానాలు విధిస్తారన్నారు.

## సుద్ద వాగు రక్షణ గోడను నిర్మించాలి

మనగళం, కర్నూలు సిటీ : కర్నూల్ నగరంలోని 22, 23, 24 వార్డుల పరిధిలో ఉన్న సుద్ద వాగుకు రక్షణ గోడ నిర్మించాలని సీపీఎం నగర కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్ నరసింహులు డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం ఉదయం సీపీఎం నాయకులు శ్రీరామ్ నగర్ లక్ష్మీ నగర్ లో వార్డు పర్యటన చేశారు. రాత్రి నుండి కురుస్తున్న వర్షాల కారణంగా సుద్ద వాగు పొంగిపొర్లి శ్రీరామ్ నగర్ లక్ష్మీ నగర్ కాలనీలు జలమయమయ్యాయని వారు ఆందోళన వ్యక్తం చేశారు. గణేష్ నగర్ నుండి కేసి కెనాల్ వెంట వెళ్లే వాహనాలు, ప్రజల రాకపోకలకు చాలా ఇబ్బందిగామారిందన్నారు. సుద్దవాగు దాటుతుండగా ఆటోలో ఉన్న10 మంది విద్యార్థులు వాగులో పడిపోతుండగా ప్రజలు కాపాడాని చెప్పారు. శుద్ధ వాగు కు రక్షణ గోడను నిర్మించి ప్రజలకు సౌకర్యంగా ప్రమాదాలు జరగకుండా కాపాడాలని నాయకులు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఎం పార్టీ వార్డు నాయకులు ఎస్ అజ్మత్ శేఖర్ రాజు అయ్య స్వామి కొండయ్య మొదలగు వారు పాల్గొన్నారు.



## మధ్యతరగతికి భారీ ఊరట..

మనగళం, సామాన్యులకు ముఖ్యంగా మధ్యతరగతి కుటుంబాలకు భారీ ఊరట లభించింది. దేశంలో రిటైల్ (చిల్లర) ద్రవ్యోల్బణం గత ఎనిమిదేళ్లలో ఎన్నడూ లేనంత కనిష్ఠస్థాయికి పడిపోయింది. ఈ ఏడాది జూలై నెలకుగాను రిటైల్ ద్రవ్యోల్బణం కేవలం 1.55 శాతంగా నమోదైనట్లు ప్రభుత్వం విడుదల చేసిన ప్రాథమిక గణాంకాలు స్పష్టంచేశాయి. 2017 జూలై తర్వాత రిటైల్ ద్రవ్యోల్బణం ఇంత తక్కువగా నమోదుకావడం ఇదే తొలిసారి. జూన్ నెలలో 2.10 శాతంగా ఉన్న రిటైల్ ద్రవ్యోల్బణం ఒక్క నెలలోనే 55 బేసిస్ పాయింట్లు తగ్గి 1.55 శాతానికి పడిపోయింది. ఆహార పదార్థాల ధరలు గణనీయంగా తగ్గడమే రిటైల్ ద్రవ్యోల్బణం తగ్గుదలకు ప్రధాన కారణమని నిపుణులు విశ్లేషిస్తున్నారు. ఆహార ద్రవ్యోల్బణం ఏకంగా మైనస్ 1.76 శాతానికి పడిపోయింది. 2019 జనవరి తర్వాత ఆహార ధరలు ఈ స్థాయిలో తగ్గడం ఇదే మొదటిసారి.

## ప్రజల ప్రాణాలు తీస్తున్న హాస్పిటల్స్ పై చర్యలు తీసుకోవాలి

మనగళం, కర్నూలు సిటీ : ప్రజల ప్రాణాలు తీస్తున్న ప్రైవేట్, కార్పొరేట్ హాస్పిటల్స్ పై చర్యలు తీసుకోవాలని డీవైఎఫ్ఐ జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు బుధవారం జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు రాఘవేంద్ర అబ్దుల్లా, జిల్లా సహాయ కార్యదర్శి ప్రకాష్ మధు, జిల్లా నాయకులు శ్రీనివాసులు హరికిషన్ రెడ్డి పత్రిక ప్రకటన విడుదల చేశారు. కర్నూల్ నగరంలో డబ్బే ధ్యేయంగా అనేక హాస్పిటల్స్ పనిచేస్తున్నాయని ఆరోపించారు. గత నెల రోజుల క్రితం ఓ ప్రైవేట్ హాస్పిటల్ లో సాధారణ జ్వరంతో చేరిన మహిళ వైద్యుల నిర్లక్ష్యం వల్ల మరణించిందని, నిన్నటి రోజున ఎన్ఆర్ పేటలోని ఓ నర్సింగ్ హోమ్ హాస్పిటల్లో డెలివరీ కోసం వచ్చిన మహిళ మరణించిందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇలా నిర్లక్ష్యం చేస్తున్న హాస్పిటల్స్ ని వెంటనే సీజ్ చేయాలని, నిర్లక్ష్యం చేసిన వైద్యులపై కఠినమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# నాణ్యమైన విద్య తో పాటు సాంకేతిక నైపుణ్యం అందించాలి

మనగళం, కర్నూలు కలెక్టరేట్ : విద్యార్థులకు నాణ్యమైన విద్య తో పాటు సాంకేతిక నైపుణ్యం అందించగలిగితే ఏ దేశంలో అయినా ఉపాధి అవకాశాలను పొందవచ్చని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అభిప్రాయపడ్డారు. బుధవారం కలెక్టరేట్ లోని సునయన ఆడిటోరియంలో స్కూలింగ్- బిల్డింగ్ బ్లాక్స్ అనే అంశంపై నిర్వహించిన జిల్లా స్థాయి వర్క్ షాప్ లో జిల్లా కలెక్టర్ మాట్లాడారు. వికసిత్ భారత్ 2047 లక్ష్యంగా విద్యారంగాన్ని, మానవ వనరులను అభివృద్ధి చేసి భారతదేశాన్ని పూర్తిగా అభివృద్ధి చెందిన దేశంగా మార్చాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. అందులో భాగంగా ఫౌండేషనల్ లిటరసీ, న్యూమరసీ, మౌలికవసతుల కల్పన, విద్యలో సాంకేతికత సంబంధిత విషయాల పై సలహాలు సూచనలు ఇవ్వడం కోసం ఈ వర్క్ షాప్ ను నిర్వహించడం జరుగుతోందన్నారు. ప్రస్తుతం ఉన్న 3 నుండి 18 సంవత్సరాల గల పిల్లలందరికీ విద్యలో కావలసిన టెక్నాలజీ నైపుణ్యాలను అందించగలిగితే 2030 సంవత్సరానికి భారతదేశంలో 60 శాతం మంది ఉత్పాదకరంగంలో ఉంటారని చెప్పారు. క్షేత్రస్థాయిలో ఉన్న బెస్ట్ ప్రాక్టీసెస్ ను, అలాగే ముఖ్యమైన కీ ఛాలెంజెస్ ను వాటికి సంబంధించిన పరిష్కారాలను నివేదిక రూపంలో రాష్ట్ర ఉన్నత అధికారులకు పంపాలని సూచించారు. మౌలికవసతుల కల్పనలో భాగంగా ఏమైనా సమస్యలు ఉంటే తెలియచేయాలని కలెక్టర్ ఉపాధ్యాయులను అడిగారు. కొంతమంది కిచెన్ షెడ్స్, కాంపౌండ్ వాల్, టాయిలెట్ లు కావాలని కలెక్టర్ దృష్టికి తెచ్చారు. 10 లక్షల రూపాయల లోపు ఎస్టిమేట్ ఉన్న ప్రహరీ గోడలను, బాలికల టాయిలెట్ లను వెంటనే శాంక్షన్ చేయించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమం లో డీఈఓ యస్.శామ్యూల్ పాల్, సమగ్ర శిక్ష సెక్టోరియల్ ఆఫీసర్స్ సీఎంఓ డా. వై ధనరాజు, మల్లయ్య, సురేంద్ర బాపూజీ, జి సి డి ఓ స్నేహలత, ఏఏఎమ్ఓ రఫీ,




మండల విద్యాశాఖ అధికారులు, క్లస్టర్ హెచ్ఎంలు, %ఞాామీ% ప్రిన్సిపాల్ , ట్రైబల్ వెల్ఫేర్ గురుకులం పాఠశాలల ప్రిన్సిపాల్స్ , విద్యా కమిటీ చైర్మన్లు తదితరులు పాల్గొన్నారు.

మా కలం.. మీ గళం..
మనగళం
దిన పత్రిక

# కర్నూల్ న్యూస్

గురువారం
14 - 08 - 2025



## విద్యా సంస్థల వద్ద డ్రోన్, శక్తి టీమ్ ల నిఘా





మనగళం, కర్నూలు క్రైం : కర్నూలు నగర శివారులోని పుల్లారెడ్డి ఇంజనీరింగ్ కళాశాల, పుల్లయ్య ఇంజనీరింగ్ కళాశాల, ఆర్ ఎస్ రోడ్డు లో ఉన్న కేవీఆర్ కళాశాల, మౌర్యన్ దగ్గర ఉన్న చైతన్య కళాశాల, రాజ్ విహార్ దగ్గర ఉన్న నారాయణ కళాశాల ల సమీపంలో ఆకతాయిల ఆటకట్టించేందుకు కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు డ్రోన్ కెమెరాలతో శక్తీ టీం పోలీసులు నిఘాను పటిష్టం చేశారు. శక్తి టీమ్ పోలీసులు బాల బాలికలు , మహిళలకు భద్రతపై భరోసా కల్పిస్తూ అత్యాధునిక డ్రోన్ కెమెరాలను వినియోగిస్తూ ఈవ్ టీజింగ్ కు పాల్పడే వారిపై దృష్టి సారించారు. పాఠశాలలు, కళాశాలల వద్ద ఈవ్ టీజింగ్, ర్యాగింగ్ వంటి సంఘటనలు ఎదుర్కొనకుండా ఉండేందుకు పోలీసులు డ్రోన్ టెక్నాలజీని వినియోగిస్తున్నారు. విద్యార్థుల్లో భద్రతాభావం పెరిగే విధంగా పటిష్ట చర్యలు చేపట్టారు. మహిళలను, అమ్మాయిలను వేధించే ఆకతాయిలను,అనుమానితులను డ్రోన్ కెమెరాల ద్వారా గుర్తించి, వారిని అదుపులోకి తీసుకునేందుకు వీలుగా చర్యలు చేపట్టారు. డ్రోన్ పర్యవేక్షణతో పాటు పోలీసు బృందాలు కూడా పటిష్టమైన పెట్రోలింగ్ చేపట్టాయి. వివిధ పాఠశాలలు, కళాశాలల వద్ద ఈవ్ టీజింగ్ ను అరికట్టడం కోసం ప్రతి రోజు 36 ఈవ్ టీజింగ్ బీట్స్ విధులు నిర్వర్తిస్తున్నారు. జిల్లాలోని వివిధ పోలీసుస్టేషన్లల పరిధులలో పాఠశాలలు, కళాశాలలు, విద్యాసంస్థల వద్ద జూలై 1 నుండి ఆగష్టు 12 వరకు ఈవ్ టీజింగ్ పాల్పడే వారి పై నిఘా ఉంచి 10,967 మందికి ఈవ్ టీజింగ్ బీట్స్ పోలీసులు కౌన్సిలింగ్ చేశారు. పోలీసుల చర్యలపై అన్ని వర్గాలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## మెరుగైన పారిశుద్ధ్యానికి ప్రణాళికలు

**– నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్**



మనగళం, కర్నూలు కార్పొరేషన్ : నగరంలో మెరుగైన పారిశుద్ధ్య పనుల నిర్వహణకు వార్డు స్థాయిలో ప్రణాళికలు రూపొందించుకొని, సంబంధింత అధికారులు సమన్వయంతో అమలు చేయాలని నగరపాలక కమిషనర్ పి.విశ్వనాథ్ ఆదేశించారు. బుధవారం పారిశుద్ధ్య, ఇంజనీరింగ్, నోడల్ అధికారులతో సమావేశం నిర్వహించారు. స్వచ్ఛ సర్వేక్షన్ రాష్ట్ర నోడల్ అధికారి ఉదయ్ సింగ్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ 100% ఇంటింటి చెత్తా సేకరణ, పకడ్బందీగా పూడికతీత పనులు, ప్లాస్టిక్ వాడకం నిషేధం, చెత్తకుప్పల తొలగింపు కార్యక్రమాలను పక్కాగా అమలు చేయాలని సూచించారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్జీవి కృష్ణ, డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి, ఇంచార్జీ ఎస్ఈ శేషసాయి, పారిశుద్ధ్య పర్యవేక్షక అధికారి నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## వినాయక నిమజ్జనం సజావుగా జరిగేలా ఏర్పాట్లు చేయండి

**– జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**

మనగళం, కర్నూలు కలెక్టరేట్ : సెప్టెంబర్ 4వ తేదీన నిర్వహించనున్న వినాయక నిమజ్జనం ఉత్సవం సజావుగా జరిగేలా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు. వినాయక నిమజ్జన ఉత్సవం సందర్భంగా ఏర్పాట్లపై వివిధ శాఖల అధికారులు, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులతో బుధవారం జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ తో కలిసి జిల్లా కలెక్టర్ సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వినాయక నిమజ్జనం ఉత్సవ నిర్వహణ కు సంబంధించి ఆయా శాఖలకు కేటాయించిన విధులను సక్రమంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. శాంతి భద్రతలకు సంబంధించి ఎలాంటి సమస్యలు రాకుండా పోలీస్ శాఖ పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు. నిమజ్జనానికి ముందు రోజు నుండి మద్యం అమ్మకాలు జరగకుండా డ్రై డే పాటించే విధంగా చర్యలు తీసుకోవాలని ఎక్సైజ్ శాఖ అధికారులను ఆదేశించారు. ఘాట్ల వద్ద లైఫ్ జాకెట్ లు, బోట్లు, గజ ఈతగాళ్లు అందుబాటులో ఉండే విధంగా మత్స్య శాఖ అధికారి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఘాట్ల వద్ద అంబులెన్స్, మెడికల్ క్యాంపు లను ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ డీఎంహెచ్ఓ ని అదేశించారు. ఎస్పీ విక్రాంత్ పాటిల్ మాట్లాడుతూ జిల్లాలో అన్ని ప్రాంతాల్లో జరిగే నిమజ్జనోత్సవానికి పోలీస్ శాఖ పటిష్ఠమైన బందోబస్తు ఏర్పాటు చేస్తుందని తెలిపారు. వినాయక నిమజ్జనం ప్రశాంతంగా నిర్వహించేలా పోలీస్ శాఖకు సహకరించాలని ఎస్పీ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులకు సూచించారు. పర్మిషన్ ఇచ్చిన విధంగా మండపాల ఏర్పాటు, నిమజ్జనం జరిగేలా చూడాలన్నారు. వినాయక మండపాలలో సీసీటీవీలు ఏర్పాటు చేసుకోవాలన్నారు.ప్రజలకు ఇబ్బంది కలిగించేలా రోడ్లపై వినాయక విగ్రహాలు ఏర్పాటు చేయకుండా చర్యలు తీసుకోవాలని ఎస్పీ సూచించారు. సమావేశం లో ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, డీఆర్ఓ వెంకట నారాయణమ్మ, అడిషనల్ ఎస్ పి హుసేన్ పీరా, జడ్పీ సీఈవో నాసర రెడ్డి, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ ఈ నాగేశ్వరరావు, కర్నూలు ఆర్డీఓ సందీప్ నాయక్, పత్తికొండ ఆర్డీఓ భరత్ నాయక్, డీఎస్పీ బాబూ ప్రసాద్, ఏపీ ఎస్పీడీసీఎల్ ఎస్ ఈ ఉమాపతి, డీఎం అండ్ హెచ్ ఓ శాంతి కళ, డీటీసీ శాంత కుమారి, కర్నూలు జిల్లా గణేష్ ఉత్సవ సమితి కమిటీ అధ్యక్షులు వేణుగోపాల్, కార్యదర్శి గోరంట్ల రమణ, కర్నూలు నగర అధ్యక్షులు రంగస్వామి, కార్యదర్శి గిరిరాజు వర్మ, జిల్లా సమన్వయ కార్యదర్శి





నాగఫణి శాస్త్రి, సహ కార్యదర్శి సుబ్రహ్మణ్యం, పత్తికొండ నుంచి గోవర్ధన్, ఆదోని నుండి నీలకంఠ, కోడుమూరు నుండి కిరణ్, నటరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆగస్టు 15 నుండి రెఫెరల్ కమిషన్ అమలు



మనగళం, కర్నూలు సిటీ : ఆగస్టు 15 నుండి రెఫెరల్ కమిషన్ విధానాన్ని అమలు పరుస్తున్నట్లు జనతా ఫౌండేషన్ వ్యవస్థాపకులు కొత్తూరు సత్యనారాయణ గుప్తా తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ అభివృద్ధి చెందిన దేశాల్లో ఒక వస్తువును లేదా ఉత్పత్తిని ఎవరైనా బాగుందని ప్రచారం చేసి వారి ద్వారా వస్తువు కొనుగోలు చేస్తే ప్రమోట్ చేసిన వారికి కొంత కమిషన్ రూపేనా వారి ఖాతాలో జమ చేస్తారన్నారు . భారత దేశంలో రెఫెరల్ కమిషన్ విధానం లేదని, ఉన్నా కూడా ఎక్కడెక్కడో అమలు అవుతుందని తెలిపారు. భారతదేశంలో వివిధ ప్రాంతాలలో సేంద్రియ ఉత్పత్తులు వ్యవసాయ ఉత్పత్తులను కొనుగోలు చేస్తూ ఉంటారన్నారు. దేశంలో అత్యున్నత సంస్థ ఐఎంసి ద్వారా చాలా ప్రాంతాల్లో ఉత్పత్తులను కొనుగోలు చేస్తూ ఉంటారని ఆయన తెలిపారు. అయితే జనతా ఫౌండేషన్ ఆధ్వర్యంలో రెఫెరల్ కమిషన్ విధానాన్ని ఆగస్టు 15 నుండి అమలు చేయబోతున్నట్లు ఆయన తెలిపారు . ఎవరికైనా మన బంధువులకు, స్నేహితులకు ఫలానా ఉత్పత్తి బాగుందని చెప్పాక వారు వచ్చి మాకు ఫలానా వస్తువు కావాలి అని అడిగినప్పుడు మీకు ఈ ప్రోడక్ట్ ఎక్కడ లభిస్తుందని ఎవరు చెప్పారని వారిని ప్రశ్నించడం జరుగుతుందన్నారు. అయితే సూచించేవారు ముందుగా ఉత్పత్తులను కొనుగోలు చేశాక వారికి ఒక గుర్తింపు నంబర్ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఆ తర్వాత వారి స్నేహితులు బంధువులు ఎవరైనా సేంద్రీయ ఉత్పత్తులను కొనుగోలు చేశాక వారికి ఖాతాలో కొంత కమిషన్ (ఆదాయం) వచ్చే మార్గాన్ని ప్రవేశపెడుతున్నట్లు ఆయన తెలిపారు. బ్రష్, పేస్ట్, సైంధవ లవణం, రైస్ బ్రాండ్ ఆయిల్, కాఫీ, టీ, అంట్లు తోమే లిక్విడ్ బండలు శుభ్రపరిచేందుకు వాడే లిక్విడ్ ఇలా ఎన్నో నిత్యజీవితంలో మనం వాడే ప్రోడక్టు కొనుగోలు చేసేవారు ఉంటారని ఆయన తెలిపారు. ఈ విధానం వల్ల కొనుగోలు చేసే వాళ్లకు సూచన చేసే వారికి కూడా కొంత ఆదాయం కల్పించడం జరుగుతుందని ఆయన తెలిపారు . ఈ అవకాశాన్ని కర్నూలు నగర ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు. ప్రస్తుతం కర్నూలు సమీపంలో ఉన్న ఆర్టీసీ కాలనీలో ఈ స్టాల్ ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. త్వరలో కర్నూల్ నగరంలో కూడా స్టాల్ ను ఏర్పాటు చేస్తామని ఆయన వివరించారు.


## సమాజసేవకు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలి




మనగళం, కర్నూలు సిటీ : ఏఐఎస్ఎఫ్ 90వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా కర్నూల్ నగరంలో స్వచ్ఛంద రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. రక్తదాన శిబిరానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఏఐఎస్ఎఫ్ జాతీయ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ దినేష్ శ్రీ రంగరాజ్, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బందెల నాసర్ జీ రక్తదానం చేశారు. యువత సమాజసేవకు ప్రాధాన్యత ఇవ్వాలని ఈ సందర్భంగావారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో ఏఐయస్ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు డి.సోమన్న, ఎస్.షాబీర్ బాషా, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు, ఏ.పీ.మహిళా సమాఖ్య (ఎన్ఎఫ్ఐడబ్ల్యూ)నగర కార్యదర్శి వి.భారతి, ఏఐయస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శులు దస్తగిరి, ఈరేష్, రంగస్వామి,నగర అధ్యక్ష కార్యదర్శులు ఎస్.అభి, సి.అశోక్, మహిళా సంఘం నాయకురాళ్లు పావని, ధనలక్ష్మి, రేణుక, సులోచనమ్మ, ఏఐఎస్ఎఫ్, నగర నాయకులు పందు, మెస్సీ, వరుణ్, రాజు, కృష్ణ, ప్రసాద్, నారాయణ తదితరులు పాల్గొన్నారు

## బాల్య వివాహాలు, పౌర హక్కుల రక్షణపై సదస్సు

మనగళం, కర్నూలు సిటీ : జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ అధ్యక్షులు, జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి. కబర్ధి సూచనల మేరకు కార్యదర్శి బి. లీలా వెంకట శేషాద్రి బుధవారం కర్నూలు జిల్లా న్యాయ సేవాసదన్ నందు బాల్య వివాహాలు, పౌర హక్కుల రక్షణపై సదస్సు నిర్వహించారు. గిరిజన హక్కుల రక్షణ, అమలు పథకం 2015, ఆదివాసీలు, సంచార తెగలకు న్యాయం పొందే అవకాశాన్ని బలోపేతం చేసే పథకం 2025 పై ప్రజలకు అవగాహన కల్పించడానికి ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా అవగాహన సదస్సు లు ఏర్పాటు చేస్తామని ఆయన తెలిపారు. సమావేశంలో కర్నూలు, నంద్యాల జిల్లాల డిస్ట్రిక్ అండ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్లు పి. శాంతి కళ, ఆర్.వెంకటరమణ, కర్నూలు చైల్డ్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ పి. విజయ, కర్నూలు సోషల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ డిప్యూటీ డైరెక్టర్ బి. రాధిక, నంద్యాల గిరిజన సంక్షేమ శాఖ అసిస్టెంట్ ట్రైబల్ వెల్ఫేర్ ఆఫీసర్ ఈ. ఉసేనయ్య, నంద్యాల జిల్లా మహిళా పోలీస్ సీఐ పి. గౌతమి, కర్నూల్, నంద్యాల రెవిన్యూ, దేవదాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.



## సీపీఐ రాష్ట్ర మహాసభ పోస్టర్లు విడుదల




మనగళం, కర్నూలు సిటీ : రాష్ట్ర సమాగ్రాభివృద్ధి కోసం భవిష్యత్తులో జరిగే పోరాటాలకు ఒంగోలు నగరం వేదిక కానున్నదని సీపీఐ జిల్లా కార్యదర్శి బి గిడ్డయ్య తెలిపారు. బుధవారం స్థానిక చంద్ర రాజేశ్వరరావు భవన్ నందు సీపీఐ 28వ రాష్ట్ర మహాసభల పోస్టర్స్ జిల్లా కార్యదర్శి బిగిడ్డయ్య జిల్లా సహాయ కార్యదర్శులు ఎస్ మునెప్ప, ఎన్ లెనిన్ బాబు జిల్లా కార్యవర్గ సభ్యులు కే జగన్నాథం పి రామకృష్ణారెడ్డి ,జి చంద్రశేఖర్ కే శ్రీనివాసులు కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గిడ్డయ్య మాట్లాడుతూ సీపీఐ రాష్ట్ర మహాసభలు ఈనెల 20 నుండి 25వ తేదీ వరకు ఒంగోలు పట్టణంలో ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆగస్టు 23వ తేదీన వేలాది మందితో ప్రదర్శన బహిరంగ సభ నిర్వహించడం జరుగుతుందని, ఈ సభకు సభాధ్యక్షులుగా కె రామకృష్ణ, ముఖ్య అతిథులుగా జాతీయ ప్రధాన కార్యదర్శి డి రాజా, జాతీయ కార్యదర్శి కె నారాయణ, తెలంగాణ సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూన%శీ%నేని సాంబశివరావు, జాతీయ కార్యవర్గ సభ్యులు అక్కినేని వనజ, రాష్ట్ర సహాయ కార్యదర్శులు ముప్పాళ్ళ నాగేశ్వరరావు ,జెవి సత్యనారాయణమూర్తి, కార్యవర్గ సభ్యులు జి ఈశ్వరయ్య హాజరవుతారన్నారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు వి నాగరాజు, సి మహేష్,ఈ శ్రీరాములు, సోమన్న, షాబిర్ బాషా, నగర నాయకులు భద్ర కుమార్, అన్వర్ తదితరులు పాల్గొన్నారు.

## సెప్టెంబర్ 13న జాతీయ లోక్ అదాలత్

మనగళం, కర్నూలు సిటీ : సెప్టెంబర్, 13న అన్ని కోర్టు ప్రాంగణంలలో జాతీయ లోక్ అదాలత్ నిర్వహిస్తామని జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి బి. లీలా వెంకట శేషాద్రి తెలిపారు. ఈ మేరకు బుధవారం జాతీయ లోక్ అదాలత్ పై మున్సిపల్, బ్యాంక్, పంచాయతీ, సచివాలయం, భూసేకరణ ఇతర అధికారుల తో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోర్టులలో పెండింగ్ ఉన్న సివిల్ కేసులు, భూ సేకరణ కేసులు త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఎక్కువ కేసులు పరిష్కరించేల ప్రత్యేక దృష్టి సారించి ఈ లోక్ అదాలత్ ను విజయవంతం అయ్యేలా కృషి చేయాలని కోరారు. ఈ అవకాశమును కక్షిదారులు వినియోగించుకోని రాజీ పూర్వకంగా సమస్యలను పరిష్కరించు కోవాలని సూచించారు.



మా కలం.. మీ గళం..
మన గళం
దిన పత్రిక

# సంపాదకీయం

సెంట్లు హెూంరూల్ ఉద్యమంలో ఐదు ఎరుపు, నాలుగు ఆకుపచ్చని అడ్డపట్టీలు గల ఇంకొక జెండాను వాడారు. జెండా పైభాగంలో ఎడమవైపు తాము కోరిన డొమినియన్ హెూదాకు సూచికగా యూనియన్ జాక్ గుర్తు, కుడివైపు తార–నెలవంక గుర్తులను వాడారు. దానికి దిగువన హిందువులకు పవిత్రమైన సప్తర్షి మండలానికి గుర్తుగా ఏడు నక్షత్రాలున్నాయి. యూనియన్ జాక్ ఉండడం వల్లనేమో ఇది జనామోదం పొందలేకపోయింది. 1916లో మచిలీపట్నానికి చెందిన పింగళి వెంకయ్య ఒక జాతీయ పతాకాన్ని రూపొందించే ప్రయత్నం చేశాడు. ఆయన ప్రయత్నాన్ని గుర్తించిన ఉమర్ సుభాని, ఎస్.బి.బొమ్మన్‌జీ ఇండియన్ నేషనల్ ఫ్లాగ్ మిషన్ ను ఏర్పాటుచేశారు. వెంకయ్య తాను రూపొందించిన పతాకాన్ని గాంధీజీకి చూపించగా, ఆయన దాంట్లో భారతదేశానికీ, దేశం తానెదుర్కొంటున్న సమస్యలనుంచి విముక్తి పొందడానికీ చిహ్నంగా నిలిచిన చరఖా (రాట్నము)ను చేర్చమని సలహా ఇచ్చాడు. నిరాడంబరమైన రాట్నము గాంధీజీ నేతృత్వంలో భారతదేశ ఆర్థిక పునరుత్థానానికి ప్రతీకగా నిలిచింది. పింగళి వెంకయ్య గాంధీ సూచన ప్రకారం ఎరుపు–ఆకుపచ్చ రంగు పట్టీలమీద రాట్నము గుర్తును రూపొందించి చూపాడు. ఐతే అది అన్నిమతాలకూ ప్రాతినిధ్యం వహించేలా లేదని గాంధీ దాన్ని తిరస్కరించాడు. గాంధీ ఆలోచనలకు అనుగుణంగా ఇంకొక త్రివర్ణపతాకం పైనుంచి క్రిందకు వరుసగా తెలుపు, ఆకుపచ్చ, ఎరుపుపట్టీలతో, మూడు పట్టీలమీదుగా ఒకే పెద్ద రాట్నము గుర్తుతో రూపొందించ బడింది. ఆ మూడు పట్టీలు మైనారిటీ మతాలు, ముస్లిం, హిందూ మతాలకు సూచికలు. ఇది అప్పటి బ్రిటిష్ సామ్రాజ్యానికి వ్యతిరేకంగా స్వాతంత్ర్యపోరాటం సాగిస్తోన్న ఐర్లాండు పతాకాన్ని పోలి ఉంది. ఈ పతాకాన్ని అహమ్మదాబాదు కాంగ్రెసు సమావేశంలో ఆవిష్కరించారు. ఇది కాంగ్రెసు అధికార పతాకం కాకపోయినా జాతీయోద్యమంలో ఎక్కువగా వాడారు. ఐతే ఆ జెండాలో మతాలకు చిహ్నాలుండడం చాలామందికి నచ్చలేదు. 1924లో కలకత్తాలో సమావేశమైన ఆలిండియా కాంగ్రెస్ హిందువులకు చిహ్నాలుగా కాషాయ రంగును, గదను చేర్చాలని కోరింది. అదే సంవత్సరం హిందూ యోగుల, ముస్లిం ఫకీర్లు–దర్వేషీల వైరాగ్యానికి చిహ్నమైన జేగురు రంగును చేర్చాలనే ప్రతిపాదన కూడా వచ్చింది. సికు?లు తమ మత చిహ్నంగా పసుపురంగును కూడా చేర్చాలని, లేనట్లైతే మతపరమైన సూచికలను పూర్తిగా తొలగించాలని కోరారు. భారత దేశంలో అతిపెద్ద రాజకీయ వేదికగా ఉన్న భారత జాతీయ కాంగ్రెసు 1921లో తెలుపు, ఆకుపచ్చ, ఎరుపు రంగులతో అనధికారికంగా ఒక పతాకాన్ని రూపొందించుకొంది. అఖిల భారత కాంగ్రెస్ కమిటీ సమావేశంలో ఆంధ్రా ప్రాంతానికి చెందిన ఒక యువకుడు జెండా తయారు చేసి గాంధీజీకి ఇచ్చాడు. ఈ కార్యక్రమం 1921లో బెజవాడ (ప్రస్తుతం విజయవాడ)లో జరిగింది. ఇది రెండు రంగులతో తయారు చేయబడింది. ఎరుపు హిందూ మతానికి, ఆకుపచ్చ ఇస్లాం మతానికి, తెలుపు ఇతర మతాలకు సూచికలు. కాంగ్రెసు 1931లో కాషాయం, తెలుపు, ఆకుపచ్చ రంగులతో, మధ్యలో రాట్నము బొమ్మగల పతాకాన్ని తన అధికారిక పతాకంగా స్వీకరించింది. ఈ పతాకంలో ఎటువంటి మతపరమైన ప్రతీకలూ లేవు. ఈ పరిణామాల మధ్య కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ 1931 ఏప్రిల్ 2న ఈ వివాదాలను పరిష్కరించడానికి ఏడుగురు సభ్యులతో ఫ్లాగ్ కమిటీని నియమించింది. "జెండాలోని మూడు రంగులూ మతాలనుద్దేశించినవే కాబట్టి అభ్యంతరకరమైనవేనని" కమిటీ తీర్మానించింది. ఫలితంగా పూర్తిగా ఎర్రమట్టిరంగులో, పైభాగాన రాట్నము గుర్తుతో ఒక కొత్త జెండా తయారైంది. దీన్ని ఫ్లాగ్ కమిటీ ఆమోదించినా ఇది కూడా మతపరమైన భావజాలాన్నే సూచిస్తోందనే ఉద్దేశంతో కాంగ్రెస్ పార్టీ ఆమోదించలేదు. తర్వాత 1931 కరాచీ కాంగ్రెస్ సమావేశంలో పై నుంచి కిందకు వరుసగా కాషాయం, తెలుపు, ఆకుపచ్చ రంగుల్లో పట్టీలు, మధ్యలో చరఖాతో పింగళి వెంకయ్య రూపొందించిన పతాకాన్ని స్వీకరిస్తూ జాతీయజెండాపై తుది తీర్మానం ఆమోదించబడింది. స్వతంత్ర భారతదేశ జాతీయ పతాకాన్ని నిర్ణయించడానికి రాజ్యాంగసభ, 1947 జూన్ 23న బాబూ రాజేంద్ర ప్రసాద్ అధ్యక్షతన మౌలానా అబుల్ కలామ్ ఆజాద్, కె.ఎం.పణిక్కర్, సరోజినీ నాయుడు, రాజాజీ, కె.ఎం.మున్షీ, బి.ఆర్.అంబేద్కర్ లతో ఒక కమిటీని నియమించింది. ఆ కమిటీ 1947 జూలై 14న కాంగ్రెస్ పతాకాన్నే అన్ని పార్టీలకు, మతాలకు ఆమోదయోగ్యమయ్యే మార్పులతో జాతీయపతాకంగా స్వీకరించాలని నిర్ణయించింది. దాంట్లో మతపరమైన సూచికలేవీ ఉండరాదని తీర్మానించింది. 1947 ఆగస్టులో భారతదేశానికి స్వాతంత్ర్యం రావడానికి కొన్నిరోజుల ముందు ఏర్పాటైన రాజ్యాంగసభ, కాంగ్రెస్ పార్టీ పతాకాన్నే అన్ని పార్టీలకు, అన్ని మతాలవారికి ఆమోదయోగ్యమైన మార్పులు చేసి జాతీయపతాకంగా స్వీకరించడానికి నిర్ణయించింది. అన్నిటికంటే ముఖ్యమైన మార్పు రాట్నము స్థానంలో అశోకచక్రాన్ని చేర్చడం. చరఖా స్థానంలో సారనాథ్ స్థూపంలోని ధర్మచక్రాన్ని చేర్చారు. ఈ కొత్త పతాకాన్ని స్వతంత్ర భారత జాతీయ పతాకంగా ఉద్వేగ భరిత వాతావరణంలో 1947 ఆగష్టు 15 నాడు ఆవిష్కరించారు.

# రైతు బాంధవుడు ఎమ్మెల్యే కోట్లజయ సూర్య ప్రకాశ్ రెడ్డి

మన గళండోన్ కూటమి ప్రభుత్వం అన్నదాత సుఖీభవ పథకాన్ని అమలు చేసినందుకు కృతజ్ఞతలు తెలుపుతూ, డోన్ నియోజకవర్గంలో వేలాది మంది రైతులు ట్రాక్టర్లు మరియు ఎడ్లబండ్లతో భారీ ర్యాలీని నిర్వహించారు. డోన్ పట్టణంలోని ఎన్టీఆర్ విగ్రహం దగ్గర నుండి పట్టణ వీధుల గుండా జరిగిన ఈ ర్యాలీలో స్వయంగా ఎడ్ల బండిని తోలుకుంటూ రైతులపాటు ర్యాలీలో ఒక రైతు బాంధవుడుగా గౌరవనీయులు డోన్ శాసనసభ్యులు కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డిలి పాల్గొన్నారు, వివిధ గ్రామాల నుంచి రైతులు ఆనందంతో పాల్గొన్నారు. ఆ తర్వాత, మార్కెట్ యార్డ్ వద్ద రైతు సంబర సభ లో భాగంగా భారీ బహిరంగ సభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మన దేశానికి ఆహారం అందించే, మన పంట పొలాలను పచ్చగా ఉంచే, ఎండలోనూ వానలోనూ కష్టపడే రైతు, మీ కష్టమే ఈ భూమికి ప్రాణం, మీ చెమటతోనే మన దేశం బతుకుతోంది,అని మన కూటమి ప్రభుత్వం, రైతు కోసం కేవలం మాటలతో కాదు, చేతల్లో చూపించే కృషితో ముందుకు సాగుతోంది. ఈ రోజు మనం ఇక్కడ కలుసుకోవడానికి ముఖ్య కారణం ఎ మీ సంక్షేమం కోసం ప్రారంభించిన సూపర్ సిక్స్ ప్రణాళికలో భాగంగా అమలవుతున్న అన్నదాత సుఖీభవ పథకం గురించి మీకు తెలియజేస్తున్నాను. ఈ పథకం కింద ప్రతి రైతు కుటుంబానికి మొత్తం రూ.20,000 ఆర్థిక సహాయం అందించబడుతుంది. అందులో మొదటి విడతగా రూ.7,000 మీ బ్యాంకు ఖాతాల్లో జమ అయింది. ఇది మీ పంట సాగుకు, వ్యవసాయ అవసరాలకు తోడ్పడటమే కాకుండా, మీ కుటుంబానికి ఆర్థిక భరోసా కలిగిస్తుంది. ఈ డబ్బు మీ పంటకు విత్తనాలు కొనడానికైనా, ఎరువులు కొనుగోలు చేయడానికైనా, యంత్రాలు అద్దెకు తీసుకోవడానికైనా, లేదా మీ కుటుంబ అవసరాల కోసం వినియోగించుకోవడానికైనా ఉపయోగపడుతుంది. మన రైతు చేతిలో డబ్బు ఉంటేనే, గ్రామం పుష్టిగా ఉంటుందిబీ గ్రామం పుష్టిగా ఉంటేనే, రాష్ట్రం బలంగా ఉంటుంది. మన రైతు బలంగా ఉంటేనే మన ఆర్థిక వ్యవస్థ బలపడుతుంది. మీ కష్టం గౌరవించబడాలని, మీ చెమటకు విలువ లభించాలనే సంకల్పంతో ఈ పథకం రూపుదిద్దుకుంది. ఈ సహాయం మీ జీవితాల్లో సంతోషపు విత్తనాలు నాటుతుందని నమ్ముతున్నాను మన రైతు సంతోషంగా ఉంటేనే గ్రామం సంతోషంగా ఉంటుందిబీ గ్రామం సంతోషంగా ఉంటేనే రాష్ట్రం వెలుగులు చూస్తుందిబీ రాష్ట్రం వెలుగులు చూస్తేనే దేశం బలపడుతుంది. రాబోయే రోజుల్లో రైతు అభివృద్ధి కోసం మరిన్ని పథకాలు, మరిన్ని సదుపాయాలు మీ ముందుకు తీసుకురానున్నాం. ఎందుకంటే మీ అభివృద్ధే రాష్ట్ర అభివృద్ధి. రైతు గెలిస్తే దేశం గెలుస్తుంది%ొ% రైతు నవ్వితే అందరం నవ్వుతాం! అని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలోనియోజకవర్గ అబ్జర్వర్ హరిలక్ష్మి రెడ్డి, టిడిపి రాష్ట్ర కార్యదర్శి వై నాగేశ్వర యాదవ్ కే డి సి ఎం ఎస్ చైర్మన్, వాల్మీకి ఫెడరేషన్ డైరెక్టర్ వలసల రామకృష్ణ, %ఖ జ% పణి రాజ్, బిజెపి కన్వీనర్




రమణ, జనసేన పార్టీ కన్వీనర్ గడ్డం బ్రహ్మం, సింగల్ విండో కోపరేటివ్ చైర్మన్ ఎల్ల గౌడ్, బేతంచెర్ల ఉన్నం చంద్రశేఖర్, మున్సిపల్ వైస్ చైర్మన్ హరికృష్ణ, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ రాజా నారాయణ మూర్తి, రైతులు గోసానపల్లె శ్రీరాములు, యాపదిన్నె రంగన్న, అలేబాద్ మల్లికార్జున, కొంగనపల్లి మధు, బేతంచర్ల టిడిపి ప్రెసిడెంట్ ఎల్ల నాగయ్య, టౌన్ ప్రెసిడెంట్ ప్రసన్న లక్ష్మీ రాఘవ రెడ్డి, సీనియర్ టిడిపి నాయకులు శశి రెడ్డి, గుమ్మకొండ దశరథ రామ్ రెడ్డి, కేశవయ్య గౌడ్, కేశన్న గౌడ్, మాజీ ఎంపీపీ ప్యాపిలి శ్రీను, ఆర్ ఇ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



# సింగనపల్లి లో ప్రకృతి వ్యవసాయంపై క్షేత్రస్థాయి సందర్శన






మన గళం అవుకు : అవుకు మండలం లోని సింగనపల్లి గ్రామంలో ఆర్ ఎస్ కేలో స్వచ్ఛంద స్వర్ణాంధ్ర కిచెన్ గార్డెన్ లో భాగంగా డిపిఎం శ్రీనివాసులు ప్రకృతి వ్యవసాయం పై క్షేత్రస్థాయి సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రైతులు ఎన్ని ఎకరాలు సాగు చేస్తున్నారో అడిగి తెలుసుకున్నారు. అలాగే అడిషనల్ డిపిఎం సలాం స్వచ్ఛంద స్వర్ణాంధ్ర గురించి కిచెన్ గార్డెన్ గురించి వివరించడం జరిగింది. అలాగే ఎన్ ఎఫ్ ఏ రామకృష్ణ మన ప్రకృతి వ్యవసాయం చేసే రైతులను పంట వేసిన వెంటనే ఆర్ ఎస్.కె కేంద్రంలో క్రాప్ బుకింగ్ అంటే పంట నమోదు చేయించాలి అలాగే రికార్డు గురించి ఓన్ ఫీల్డ్ డాక్యుమెంటేషన్ గురించి వివరించడం జరిగింది. అలాగే సింగనపల్లి గ్రామంలో ఐ సి ఆర్ పి ఈ. లక్ష్మీదేవి పొలంలో 30 రకాల నవధాన్యాల పంటను డిపిఎం శ్రీనివాసులు, అడిషనల్ డిపిఎం సలాం, ఎన్ ఎఫ్ ఏ రామకృష్ణ ,ఎంటీ సుబ్బరాయుడు విజిట్ చేయడం జరిగింది .అలాగే ఓన్ ఫీల్డ్ డాక్యుమెంటేషన్ చెక్ చేయడం జరిగింది . ఈ కార్యక్రమం లో డివిజన్లో ఉన్న ఐ సి ఆర్ పి లు అందరూ మరియు ఎల్ టులు మరియు రైతులు పాల్గొన్నారు.

# అనధికార లేఅవుట్లను క్రమబద్ధీకరించండి



**– జేసీ బి.నవ్య**

మనగళం, కర్నూలు కార్పొరేషన్ : అనధికార లేఔట్లు, ప్లాట్ల క్రమబద్ధీకరణ పథకాన్ని అర్హులైన వారు వినియోగించుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్ బి.నవ్య సూచించారు. బుధవారం స్థానిక ఎస్బిఐ ఎంప్లాయీస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో ఎల్ఆర్‌యస్ పథకంపై లైసెన్స్ ఇంజనీర్లతో నగరపాలక కమిషనర్ పి.విశ్వనాథ్‌తో కలిసి జేసీ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ అనధికార లేఅవుట్ల క్రమబద్ధీకరణ పథకంలో కొన్ని సవరణలు చేస్తూ ప్రభుత్వం జీఓ 134 జారీ చేసినట్లు పేర్కొన్నారు. ఈ ఏడాది జూన్ 30కి ముందు ఏర్పాటైన అనధికార లేఔట్లు, ప్లాట్లను క్రమబద్ధీకరించుకునే అవకాశం ఉందన్నారు. ఇందుకు అక్టోబర్ 24వ తేదీలోపు రూ.10 వేలు చెల్లించి ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. మున్సిపల్ సిబ్బంది తనిఖీ చేసి ధ్రువీకరించిన తర్వాత మార్కెట్ విలువలో 14 శాతం అపరాధ రుసుం చెల్లించి క్రమబద్ధీకరించుకోవచ్చన్నారు. 45 రోజు ల్లోపు పూర్తి రుసుం చెల్లించిన వారికి 10 శాతం రాయితీ, 45 నుంచి 90 రోజుల వ్యవధిలో చెల్లిం చిన వారికి 5 శాతం రాయితీ ఉంటుందన్నారు. గడువులోపు క్రమబద్ధీకరించుకోని అనధికార లేఔట్లు, ప్లాట్లకు విద్యుత్ సౌకర్యం, నీటి సరఫరా, డ్రైనేజీ వంటి సదుపాయాలకు అనుమతి ఉండదని వెల్లడించారు. ఈ పథకాన్ని యజమానులు, రియల్టర్లు వినియోగించుకునేలా లైసెన్స్ ఇంజనీర్లు చొరవ చూపాలని జేసీ సూచించారు. కార్యక్రమంలో ఆర్‌డిటిటిపి సంజీవ్ కుమార్, సిటి ప్లానర్ ప్రదీప్ కుమార్, టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ అంజాద్ బాష, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీఈ విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలి

మనగళం, కర్నూలు సిటీ : ఆర్టీఈ విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని రాయలసీమ విద్యార్థి సంఘాల జేఏసీ చైర్మన్ కోనేటి వెంకటేశ్వర్లు, బీసీ స్టూడెంట్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు పగడాల ఆనంద్ బాబు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. కర్నూలు నగరంలోని బిర్లా కాంపౌండ్ సాయి వసంత్ కాంప్లెక్స్ నందు ఉన్న రాయలసీమ విద్యార్థి జేఏసీ కార్యాలయంలో మీడియా ప్రతినిధుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యా హక్కు చట్టం – 2009 పకడ్బందీగా అమలు కోసం రాష్ట్ర వ్యాప్తంగా "పోరు బాట" కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆర్టీఈ విద్యార్థుల గత మూడు సంవత్సరాల ఫీజు బకాయిలు ప్రభుత్వం చెల్లించాలని, ప్రభుత్వం విద్యా సంస్థలకు చెల్లించే ఫీజును రూ. 30,000 పెంచాలని, తల్లికి వందనం సంక్షేమ పథకం వర్తింప చేయాలని కోరారు. మార్కులు, అటెండెన్స్ మండల విద్యా శాఖ అధికారులు మానిటరింగ్



చేయాలని, ఆర్టీఈ ద్వారా ఫేస్ 1లో సీట్లు పొంది రిజెక్ట్ చేయబడిన విద్యార్థులకు న్యాయం చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఆర్టీఈ పేరెంట్స్ సమితి నాయకులు ఖాదర్ ఖాన్, అశోక్, నగేష్, వివిధ విద్యార్థి, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# మట్టి వినాయకుడిని పూజించండి

**– పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలి**

**– జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**

మనగళం, నంద్యాల: జిల్లాలోని ప్రజలందరూ మట్టి వినాయకుడిని పూజించి పర్యావరణాన్ని రక్షించడంలో భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా పేర్కొన్నారు. బుధవారం కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో మట్టి వినాయకుడిని పూజిద్దాం పర్యావరణాన్ని రక్షిద్దాం అనే నినాదంతో కూడిన పోస్టర్ ను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 27వ తేదీ జరిగే వినాయక చవితి పండుగను ప్రజలందరూ సుఖసంతోషాలతో జరుపుకోవాలన్నారు. పర్యావరణానికి హాని కలవకుండా రసాయనాలతో చేసిన విగ్రహాలకు బదులుగా మట్టి విగ్రహాలను పూజించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. రసాయనాలతో చేసిన విగ్రహాలలో ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ వినియోగం వల్ల పర్యావరణానికి పెను నష్టం వాటితోందన్నారు. వినాయక చవితి పండుగను పురస్కరించుకొని ఈనెల 25వ తేదీ నంద్యాల కలెక్టరేట్లో మట్టి వినాయక విగ్రహాలపై అవగాహన కల్పిస్తూ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ఆధ్వర్యంలో మట్టి వినాయక విగ్రహాలను ప్రజలకు ఉచితంగా అందజేస్తామని కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఈఈ కిషోర్ రెడ్డి, ఏఈఈ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల ఏర్పాట్లను పరిశీలించిన జేసీ

మనగళం, నంద్యాల : నంద్యాల పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించనున్న 79 వ భారత స్వాతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లను బుధవారం జిల్లా జాయింట్ కలెక్టర్ సి.విష్ణు చరణ్ అధికారులతో కలిసి పరిశీలించారు. జాతీయ పతాక ఆవిష్కరణ మొదలుకొని కార్యక్రమం ఆద్యంతం వరకు చేస్తున్న ఏర్పాటులను పరిశీలించారు. వేదిక బ్యాక్ డ్రాప్, పోలీస్ సాయిధ దళాల మార్చి ఫాస్ట్ ను స్వాతంత్ర సమర యోధుల సన్మానం తదితర ఏర్పాట్లు పగడ్బందీగా ఏర్పాటు చేయాలని అధికారులకు జేసీ సూచించారు. డీ ఆర్ డీ ఏ, డ్వామా వ్యవసాయం, స్త్రీసంక్షేమ శాఖ, గ్రామీణ నీటి సరఫరా, గిరిజన సంక్షేమం, వైద్య ఆరోగ్యం, ఉద్యానం, సూక్ష్మ సేద్యం సివిల్ సప్లైస్, జిల్లాలోని తదితర శాఖలు ఏర్పాటు చేసే శకటాల ప్రదర్శన చూపరులను ఆకట్టుకునేలా ఉండాలన్నారు. అభివృద్ధి కార్యక్రమాలపై ఏర్పాటు చేసే ఛాయా చిత్ర ప్రదర్శనలు, అధికారులకు, వీఐపీలకు గ్యాలరీల ఏర్పాటు, మంచినీటి వసతి, వాహన పార్కింగ్ తదితర ఏర్పాట్లు పక్కాగా ఉండాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ

మనగళం, కల్లూరు : పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి సీఎం రిలీఫ్ ఫండ్ రూ. 1,51,434 చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. సంతాన రాఘవేంద్రకు రూ. 33 వేలు, కనమడకల ఏళ్ల నాగమ్మ రూ. 30 వేలు మిడుతూరు మోహన్ రెడ్డి (డెత్) రూ. 45 వేలు, పర్ల రామ లక్ష్మమ్మకు రూ. 44,406 చెక్కులు అందజేశారు.





# ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలి

**–పేదల సొంతింటి కల నెరవేర్చేందుకు అధికారులు చిత్తశుద్ధితో పని చేయాలి**

**– జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**

మనగళం, నంద్యాల : హౌసింగ్ పథకం ద్వారా జిల్లాకు మంజూరైన ఇళ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా పేర్కొన్నారు. బుధవారం కలెక్టరేట్లోని తన ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ ఇళ్ల నిర్మాణాల పురోగతిపై హౌసింగ్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి పేదవాడికి ఇల్లు నిర్మించాలన్నదే ప్రభుత్వం యొక్క ముఖ్య ఉద్దేశ్యమని, హౌసింగ్ రిలేటెడ్ అధికారులందరూ సమన్వయంతో ముందుకు సాగాలన్నారు. ఇళ్ల నిర్మాణాలు మరింత వేగవంతంగా పూర్తి చేసేందు కు అధికారులు క్షేత్ర స్థాయి లో పర్యవేక్షణ చేసి రోజు రోజుకు పురోగతి కనిపించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. నంద్యాల జిల్లాకు మొత్తం 59,239 ఇల్లు మంజూరు కాగా అందులో 31682 ఇల్లు పూర్తయ్యాయని మిగిలినవి వచ్చే డిసెంబర్ నాటికి పూర్తి చేయాలన్నారు. ఐ హెచ్ హెచ్ ఎల్ టాయిలెట్స్ జిల్లాకు మొత్తం 23707 మంజూ రయ్యాయని ఇందు లో 11661 టాయిలెట్స్ పూర్త య్యాయి మిగతావి డిసెంబర్ నాటికి పూర్తి చేయా లన్నారు. పీఎం జన్మాన్, ప్రధాన మంత్రి జనజాతి ఆదివాసి న్యాయమహా అభియాన్ పథకం కింద జిల్లాలో చెంచులకు 526 ఇల్లు మంజూ రయ్యాయని, 221 ఇల్లు పూర్తయ్యాయని మిగిలినవి వెంటనే పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో హౌసింగ్ డీఈలు, ఏఈ లు, తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రపంచ అవయవ దాన దినోత్సవం

**– గురు రాఘవేంద్ర బ్యాంకింగ్ కోచింగ్ సెంటర్ లో అవయవ దానంపై అవగాహన సదస్సు**

మనగళం, నంద్యాల ఆగస్టు 13 ప్రపంచ అవయవ దాన దినోత్సవం పురస్కరించుకుని నంద్యాల లయన్స్ క్లబ్ స్థానిక శ్రీ గురు రాఘేంద్ర బ్యాంకు కోచింగ్ కేంద్రంలో బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. లయన్స్ క్లబ్ అధ్యక్షులు సోమేసుల నాగరాజు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో శ్రీ గురు రాఘవేంద్ర విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ పి. దస్తగిరి రెడ్డి, ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ జి.రవికృష్ణ, సీనియర్ వైద్యులు డాక్టర్ గెలివి సహదేవుడు పాల్గొని విద్యార్థులకు అవయవ దాన ప్రాధాన్యత పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అవయవ దానం పై ప్రజా అవగాహన కరపత్రాన్ని డాక్టర్ పెద్దిరెడ్డి దస్తగిరి రెడ్డి విడుదల చేశారు. క్లబ్ కోశాధికారి అమిదేల జనార్ధన్ సౌజన్యంతో అవయవదానంపై ప్రసంగించిన పదిమంది విద్యార్థిని విద్యార్థులకు బహుమతులను పంపిణీ చేశారు. వైద్యులు డాక్టర్ రవి కృష్ణ, డాక్టర్ సహదేవుడు ప్రసంగిస్తూ మనిషి సాధారణంగా మరణించిన తర్వాత మరణించిన ఆరు గంటల లోపు రెండు నేత్రాలను దానం చేయవచ్చని, బ్రతికి ఉన్న సమయంలో తమకున్న రెండు మూత్రపిండాలలో ఒక దానిని, అదేవిధంగా కొంత భాగం కాలేయాన్ని, కొంత భాగం చర్మాన్ని దానం చేయడానికి అవకాశం ఉంటుందన్నారు. వివిధ కారణాల రీత్యా ప్రమాదాలలో బ్రెయిన్ డెత్ అన్న స్థితికి చేరుకున్న మనుషుల నుండి బంధువుల అనుమతితో గుండె, మూత్రపిండాలు ఊపిరితిత్తులు, ప్యాంక్రియాస్, కాలేయం, రెండు నేత్రాలు అవసరం ఉన్న వారికి అమర్చి పునర్జన్మను ప్రసాదించే అవకాశం ఉంటుందన్నారు. ప్రతి ఏటా దేశంలో అవయవ దానం లభించక ఐదు లక్షల మంది మరణిస్తున్నారని,లక్షన్నర మంది మూత్రపిండ అవయవం అవసరం ఉన్నవారు, ప్రతి ఏటా పది లక్షల మంది నేత్రాలలో కార్నియా మార్పు ద్వారా కంటి చూపు కోసం ఎదురు చూస్తున్న వారు ఉన్నారని తెలిపారు. బ్రెయిన్ డెత్ అయిన వారి బంధువులకు అవయవదానంపై అవగాహన కలిగితే వీరందరికీ పునర్జన్మను అందించే అవకాశం దొరుకుతుందని, అవయవదానంపై ప్రజలలో అవగాహన పెంచడం కోసం మేధావులు, స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ కార్యదర్శి తాతి రెడ్డి భాస్కర్ రెడ్డి, కోశాధికారి అమిదేల






జనార్ధన్, అధిక సంఖ్యలో బ్యాంక్ కోచింగ్ విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికలు జరిగితే ఉలుకెందుకు?

**– వైసీపీ నాయకులను ప్రశ్నించిన పాలకుర్తి తిక్కారెడ్డి**

మనగళం, కర్నూలు సిటీ : ఒంటిమిట్ట, పులివెందుల జడ్పీటీసీ స్థానాలకు నిన్న జరిగిన ఉప ఎన్నికలు ప్రజాస్వామ్యబద్ధంగా జరిగితే వైసీపీ నాయకులకు అంత ఉలుకెందుకని కర్నూలు పార్లమెంట్ తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డి ప్రశ్నించారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఆ ప్రాంతాల ప్రజలు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారన్నారు. జిల్లా తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు, యస్.సి. ఫైనాన్స్ కార్పొరేషన్ ఛైర్మన్ ఆకెపోగు ప్రభాకర్, విశ్వబ్రాహ్మణ కార్పొరేష్ ఛైర్మన్ కె. పార్వతతమ్మతో కలిసి ఏర్పాటు చేసిన మీడియా ప్రతినిధుల సమావేశంలో తిక్కారెడ్డి మాట్లాడారు. గతంలో ఏనాడు పులివెందులలో ప్రజలు ఓటు వేసిన పాపాన పోలేదని, వై.యస్. కుటుంబీకులు రిగ్గింగ్ చేసుకొని గెలువడం జరిగిందన్నారు. ప్రజలను ఇండ్ల నుండి బయటుకు రాకుండా భయభ్రాంతులకు గురిచేయడమే ఆనవాయితీగా కొనసాగిందనీ, అయితే నేడు చంద్రబాబునాయుడు కూటమి ప్రభుత్వం ప్రజలకు పూర్తి స్వేచ్ఛను కల్పించిందన్నారు. జీర్ణించుకోలేని వై.యస్. జగన్మోహన్రెడ్డి, వై.యస్. అవినాష్రెడ్డి, సతీష్రెడ్డి, రవింద్రారెడ్డి లాంటి వారు ప్రజాస్వామ్యం ఖూనీ అయిందనీ గగ్గోలు పెట్టడడం ఏ మాత్రం సమంజసం కాదన్నారు. పోలీస్ అధికారులను పచ్చచొక్కాలు వేసుకోమనడం, తాలిబాన్లకంటే మించి ప్రవర్తిస్తున్నారనీ విమర్శించడం ఎంత వరకు న్యాయమని ప్రశ్నించారు. మూడేళ్ల తర్వాత మీ అంతుచూస్తామంటూ బెదిరింపులకు దిగడం వైసీపీ నేతలకే చెల్లిందని, ప్రజలు అన్ని విషయాలు గమనిస్తున్నారని... మళ్లీ గుణపాఠం తప్పదని హెచ్చరించారు.

సీఎం చంద్రబాబునాయుడు, మంత్రి లోకేష్ కు కృతజ్ఞతలు

నామినేటెడ్ పదవులలో ఉమ్మడి కర్నూలు జిల్లాకు ప్రాధాన్యతనివ్వడంపై సంతోషం వ్యక్తం చేస్తూ సీఎం నారా చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేష్ కు టీడీపీ అధ్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. యస్.సి. ఫైనాన్స్ కార్పొరేషన్ ఛైర్మన్ గా అకెపోగు ప్రభాకర్, బొందిలి అభివృద్ధి సంస్థ చైర్మన్ గా విక్రమ్ సింగ్, రాష్ట్ర విశ్వబ్రాహ్మణ అనివృద్ధి సంస్థ చైర్మన్ గా కె. పార్వతమ్మకు అవకాశం కల్పించడం సంతోషకరమన్నారు. రానున్న రోజులలో మరిన్ని పదవులు జిల్లాకు దక్కే అవకాశముందనీ, ఎవ్వరూ నిరాశ చెందవద్దన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్లు కె. నాగేంద్రకుమార్, డి. జేమ్స్, విజయకుమార్, నాయకులు ఎల్లప్ప, సత్రం రామక్రిష్ణ, హనుమంతరావు చౌదరి, యల్.వి. ప్రసాద్, పుల్లయ్యచౌదరి, పెరపోగు రాజు, నాగరాజారావుచౌదరి, రామేశ్వరరెడ్డి, డి. సుందరరాజు తదితరులు పాల్గొన్నారు.



## హార్ ఘర్ తిరంగా బైక్ ర్యాలీలో పాల్గొన్న ఎంపీ

మనగళం, కర్నూలు సిటీ : హార్ ఘర్ తిరంగాలో భాగంగా యువజన సంక్షేమ శాఖ సెట్కూరు ఆధ్వర్యంలో బుధవారం కర్నూలు నగరంలో బైక్ ర్యాలీని నిర్వహించారు. కలెక్టర్ కార్యాలయం నుంచి మెడికల్ కళాశాల, రాజ్ విహార్ సర్కిల్, కిడ్స్ వరల్డ్ మీదుగా పాత బస్టాండ్ కొండారెడ్డి బురుజు వరకు సాగిన బైక్ ర్యాలీలని ఎంపీ బస్తిపాటి నాగరాజు జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం ఆయన ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ నాగరాజు స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రతి ఒక్కరు తమ ఇళ్ల పై జాతీయ జెండాలను ఎగుర వేయాలని పిలుపునిచ్చారు. త్రివర్ణ పతాకం తమ ఇళ్ల పై ఎగురవేయటం ద్వారా ప్రతిఒక్కరిలో జాతీయభావం పెంపొందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ నవ్య, డీ.ఈ.ఓ శ్యామ్యూల్ పాల్, మున్సిపల్ కమిషనర్ విశ్వనాథ్, సెట్కూరు సీ.ఈ.ఓ వేణు గోపాల్ తదితరులు పాల్గొన్నారు.




## యాంటీ ర్యాగింగ్ పై ప్రతిజ్ఞ



మనగళం, కర్నూలు సిటీ : దేశవ్యాప్తంగా ఉన్న అన్ని మెడికల్ కళాశాలలతో బుధవారం "యాంటీ ర్యాగింగ్" అంశం పై జూమ్ మీటింగ్ జరిగింది. ఈ జూమ్ మీటింగ్ యందు యన్.యం.సి.ఛైర్మెన్ డా. అభిజత్ సేథ్ అన్ని మెడికల్ కాలేజిల విద్యార్థుల చే ర్యాగింగ్ వ్యతిరేక ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా అన్ని మెడికల్ కళాశాలలలో ఆగస్టు 12 నుంచి 18 వరకు యాంటీ ర్యాగింగ్ వారోత్సవాలు నిర్వహించాలన్నారు. అందులో ర్యాగింగ్ వల్ల కలిగే నష్టాలను, ర్యాగింగ్ చట్టం ద్వారా తీసుకునే కఠినమైన చర్యల గురించి విద్యార్థులకు అవగాహన కలిగించాలని సూచించారు. ఈ జూమ్ మీటింగ్ యందు కర్నూల్ మెడికల్ కళాశాల నుండి అడిషనల్ డైరెక్టర్ మెడికల్ ఎడ్యుకేషన్ అండ్ కర్నూల్ మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ కే చిట్టి నరసమ్మ, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ హరి చరణ్, డాక్టర్ సాయి సుధీర్ డాక్టర్ రేణుకా దేవి, డాక్టర్ సింధియా శుభప్రద, యాంటి ర్యాగింగ్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఎద్దుల బండ్లు,ట్రాక్టర్లతో రైతులు ర్యాలీ



మనగళం, కర్నూలు సిటీ : అన్నదాత సుఖీభవ డబ్బులు జమ అయిన సందర్భంగా బుధవారం ఓర్వకల్లు మండలం,హుస్సేనాపురం గ్రామంలో రైతులు సంబరాలు చేసుకున్నారు. ద్దుల బండ్లు,ట్రాక్టర్లతో రైతులు ర్యాలీ నిర్వహించారు. ముఖ్య అతిథులుగా పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి, టీడీపీ నంద్యాల జిల్లా అధ్యక్షులు, టీటీడీ బోర్డు మెంబర్ మల్లెల రాజశేఖర్ హాజరయ్యారు. రైతులతో కలిసి వారు సంబంరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అన్నదాత సంతోషంతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. రైతు సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఈ ఆకులను ప్రతి రోజు 2 తింటే చాలు.. దెబ్బకు ఆ సమస్యలన్నీ పరారు!

మన గళం, బిల్వపత్ర ఆకులను కేవలం పూజలకు మాత్రమే కాకుండా, ఆరోగ్యానికి ఎంతో మంచిదని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు. బిల్వపత్ర ఆకుల్లో ఎన్నో పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఈ ఆకులను క్రమం తప్పకుండా తినడం వల్ల మధుమేహం, జ్వరాలు, గుండె సమస్యల నుంచి రక్షణ పొందవచ్చని నిపుణులు అంటున్నారు. బిల్వ పత్రం (మారేడు ఆకు) అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలిగి ఉంది. ఇది మధుమేహాన్ని నియంత్రించడంలో, రోగనిరోధక శక్తిని పెంచడంలో, గుండె ఆరోగ్యాన్ని కాపాడడంలో సహాయపడుతుంది. అంతేకాకుండా ఇది చర్మ సమస్యలను నయం చేయడంలో, జీర్ణక్రియను మెరుగుపరచడంలో కూడా ఉపయోగపడుతుంది. బిల్వపత్ర ఆకుల్లో విటమిన్ ఎ, విటమిన్ బి1, విటమిన్ బి6, విటమిన్ సి, కాల్షియం, ఫైబర్ వంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఈ ఆకులను రోజూ తింటే అనేక రోగాల నుండి రక్షణ పొందవచ్చు. జీర్ణక్రియ మెరుగుదల: ఆయుర్వేద నిపుణుల ప్రకారం.. బిల్వపత్ర ఆకులు జీర్ణవ్యవస్థను మెరుగుపరుస్తాయి. ఇవి కడుపులో వాత, కఫ దోషాలను సమతుల్యం చేస్తాయి. ఇది జీర్ణక్రియను వేగవంతం చేసి, మలబద్ధకం, గ్యాస్, అజీర్ణం వంటి సమస్యలను తగ్గిస్తుంది. మధుమేహం నియంత్రణ: బిల్వ పత్రంలో రక్తంలో చక్కెర స్థాయిలను తగ్గించే గుణం ఉంది. ఇది మధుమేహం ఉన్నవారికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. కాబట్టి షుగర్ ఉన్నవారు దీన్ని తీసుకుంటే మంచి ఫలితాలు ఉంటాయి. మలబద్ధకం నివారణ: బిల్వపత్ర ఆకులలోని ఫైబర్, శ్లేష్మం వంటి పదార్థాలు మలాన్ని మృదువుగా చేసి, పేగుల కదలికను సులభతరం చేస్తాయి. దీనివల్ల దీర్ఘకాలిక మలబద్ధకం తగ్గుతుంది. ప్రతిరోజూ ఈ ఆకులను నమలడం వల్ల ప్రేగులలో పేరుకుపోయిన పాత మలినాలు కూడా తొలగిపోతాయి. రోగనిరోధక శక్తి : ఈ ఆకులు రోగనిరోధక శక్తిని పెంచి, జ్వరాలు, ముఖ్యంగా మలేరియా, వైరల్ జ్వరాల నుండి రక్షణ కల్పిస్తాయి. మారుతున్న వాతావరణంలో ఈ ఆకుల కషాయం తాగడం



వల్ల జ్వరాల బారినుంచి కాపాడుకోవచ్చు. గుండె ఆరోగ్యం:ఆయుర్వేదం ప్రకారం.. బిల్వపత్ర ఆకులు కొలెస్ట్రాల్, ట్రైగ్లిజరైడ్స్ స్థాయిలను నియంత్రించి గుండెను ఆరోగ్యంగా ఉంచుతాయి. ఇవి రక్తపోటును కూడా అదుపులో ఉంచుతాయి. బిల్వపత్ర ఆకులను శుభ్రం చేసి ఎండబెట్టి పొడి చేసి తీసుకోవచ్చు. లేదా కషాయంలా తయారుచేసుకుని తాగవచ్చు. ప్రతిరోజూ 5-10 మి.లీ ఆకుల రసం తీసుకోవడం వల్ల కూడా ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చు. వేడి నీటితో ఆకుల పొడిని కలిపి కూడా తాగవచ్చు.

## కోడుమూరు మండలంలోని వర్కూరు గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం

మన గళం కోడుమూరు: కోడుమూరు మండలంలోని వర్కూరు గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించబడినది. ఈ కార్యక్రమానికి జిల్లా వనరుల కేంద్రం నుంచి ఏ. డి.ఏ. అరుణ కుమారి మేడం మరియు ఏవో నాగసరోజమ్మ మేడం హాజరు కావడం జరిగినది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు తప్పనిసరిగా నానో యూరియాను మరియు నానో డీఏపీని వాడవల్సిందిగా మండలంలోని రైతులకు తెల్పడమైనది పొలం పిలుస్తుంది కార్యక్రమం ద్వారా రైతులు తక్కువ పెట్టుబడి పెట్టి ఎక్కువ దిగుబడిని పొందడమే వ్యవసాయ శాఖ లక్ష్యం ఈ పంట నమోదు ద్వారా రైతులు సాగు చేసినటువంటి పంట నమోదు తప్పనిసరిగా చేయించుకోవాలి రైతు సేవా కేంద్రం సిబ్బంది ద్వారా అన్నదాత సుఖీభవ మరియు పీఎం కిసాన్ లబ్ధి పొందని రైతులె ఎవరైనా ఉంటే రైతు సేవా కేంద్రాల్లో సంప్రదించవలెను ఈ కార్యక్రమాన్ని మండలంలోని వర్కూరు మరియు కోడుమూరు గ్రామంలో నిర్వహించబడినది ఈ కార్యక్రమంలో కోడుమూరు మండల అగ్రికల్చర్ ఆఫీసర్ రవి ప్రకాష్ మరియు రైతు సేవా కేంద్రం సిబ్బందితోపాటు ఆయా గ్రామాల



రైతులు పాల్గొనడం జరిగినది.

## నిద్రకు- పీరియడ్స్ గురించి ఆసక్తికర విషయాలు..

మన గళం, నిద్ర మీ పీరియడ్స్ పై ప్రత్యక్ష ప్రభావాన్ని చూపుతుందని మీకు తెలుసా? ఇది మీ పీరియడ్స్ సక్రమంగా రాకుండా చేస్తుంది. మీరు 6 గంటలు లేదా అంతకంటే తక్కువ సమయం నిద్రపోతే, మీ పీరియడ్స్ సర్కిల్ మారుతుంది. మహిళలను ప్రధానంగా వేధించేది పీరియడ్ ప్రాబ్లమ్స్. పీరియడ్ పెయిన్, పీరియడ్స్ సరిగ్గా రాకపోవడం వంటి వాటితో వారు బాధపడుతుంటారు. ఋతుచక్రం సక్రమంగా రాకపోవడానికి అనేక కారణాలు ఉండవచ్చు. శరీరంలో అవసరమైన పోషకాల లోపం, అనారోగ్యకరమైన జీవనశైలి అలవాట్లు, ఒత్తిడి వంటి అనేక కారణాలు ఋతుచక్రం సక్రమంగా రాకపోవడానికి కారణం కావచ్చు. కానీ చాలా మంది మహిళలకు దీని గురించి తెలియదు. ఈ చెడు అలవాట్లు, నిద్ర లేకపోవడం ఋతుచక్రాన్ని ప్రభావితం చేస్తాయి. దీని కారణంగా పీరియడ్స్ ఆలస్యం కావడమే కాకుండా ఋతుచక్రంపై కూడా ప్రభావం చూపుతుంది. నిద్ర లేకపోవడం వల్ల ఋతుచక్రంపై ఎలాంటి ప్రభావం ఉంటుంది. అనేది ఈ స్టోరీలో తెలుసుకుందాం..

ఋతుచక్రం సక్రమంగా ఉండటానికి ఈస్ట్రోజెన్, ప్రొజెస్టెరాన్, కార్టిసాల్ వంటి హార్మోన్లు ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి. సరైన నిద్ర లేకపోవడం వల్ల ఈ హార్మోన్ల సమతుల్యత దెబ్బతింటుంది. నిద్ర లేకపోవడం వల్ల శరీరం ఒత్తిడికి గురై కార్టిసాల్ హార్మోన్ స్థాయిలు పెరిగి రుతుచక్రంపై నేరుగా ప్రభావం చూపుతుంది. మీరు ప్రతిరోజూ 6 గంటలు లేదా అంతకంటే తక్కువ సమయం నిద్రపోతే, అది మీ ఋతుచక్రాన్ని ప్రభావితం చేస్తుంది. రాత్రి ఆలస్యంగా మేల్కొని, ఉదయం ఆలస్యంగా నిద్ర లేవడం వంటి చెడు అలవాట్లు కూడా ఋతుచక్రం సరిగ్గా రాకుండా చేస్తాయి. అలాగే, నిద్ర లేకపోవడం వల్ల జీవక్రియ, ఇన్సులిన్ నిరోధకతపై ప్రభావం పడి, ఊబకాయం పెరిగే అవకాశం ఉంది. ఈ కారణాలన్నీ కూడా రుతుచక్రం సక్రమంగా లేకపోవడానికి దారితీయవచ్చు. నిద్ర లేకపోవడం ఒత్తిడి హార్మోన్లను పెంచుతుంది. ఇది పునరుత్పత్తి ఆరోగ్యంపైనా ప్రభావం చూపుతుంది. సాధారణంగా రుతుచక్రం 21 నుంచి 35 రోజుల మధ్యలో రావాలి. దీనికంటే తక్కువ రోజుల్లో లేదా ఎక్కువ రోజుల్లో పీరియడ్స్ వస్తే దాన్ని క్రమరహిత రుతుచక్రంగా పరిగణించాలి. నిద్ర లేకపోవడంతో పాటు ఒత్తిడి, విటమిన్ ఇ, విటమిన్ డీ12 వంటి ముఖ్యమైన పోషకాల లోపం కూడా రుతుచక్రంపై ప్రభావం చూపుతాయి. ఆరోగ్యకరమైన రుతుచక్రం కోసం మంచి నిద్ర, సరైన ఆహారం తీసుకోవడం, ఒత్తిడి లేకుండా ఉండటం చాలా ముఖ్యం. మీకు ఇలాంటి సమస్యలు ఉంటే, వైద్యుడిని సంప్రదించి సలహాలు తీసుకోవడం ఉత్తమం.

## బెల్లీ ఫ్యాట్ ఇట్టే కరిగిపోతుంది..



మన గళం: బెల్లీ ఫ్యాట్‌ని తగ్గించుకోవడానికి మనం అనేక మార్గాలు ప్రయత్నిస్తాము. జిమ్‌కి వెళ్తాము. మేము కఠినమైన ఆహార నియంత్రణలను అనుసరిస్తాము. అయితే, బరువు తగ్గడానికి కొన్ని సాధారణ సహజ మార్గాలు ఉన్నాయి. బెల్లీ ఫ్యాట్‌ను తరిమికొట్టేందుకు మన వంటింట్లో లభించే ఈ చిన్న విత్తనాలు చాలు.. మనం ఎక్కువగా ఉపయోగించే జీలకర్ర బరువు తగ్గడానికి సహాయపడుతుంది.రాత్రి పడుకునే ముందు రెండు చెంచాల జీలకర్రను ఒక గ్లాసు నీటిలో వేయాలి. ఉదయం నిద్రలేచిన తర్వాత ఖాళీ కడుపుతో జీలకర్ర నీటిని మరిగించకుండా తాగాలి. మిగిలిన జీలకర్ర గింజలను కూడా నమిలి మింగేయాలి. ఇది బరువు తగ్గడంలో చాలా సహాయపడుతుంది. మీ బొడ్డు చుట్టూ పేరుకుపోయిన కొవ్వును తగ్గించడంలో జీలకర్ర చాలా ప్రభావవంతంగా ఉంటుంది. ఇది ఆకలిని తగ్గిస్తుంది. మన జీవక్రియను పెంచుతుంది. ఇలా శరీరంలో పేరుకుపోయిన అదనపు కొవ్వును తగ్గించి బరువు తగ్గించేందుకు జీలకర్ర సహాయపడుతుంది. అధిక కొలెస్ట్రాల్ సమస్య ఉన్నవారికి జీలకర్ర చాలా ఉపయోగకరంగా ఉంటుంది. ఇది శరీరంలో చెడు కొలెస్ట్రాల్ ఉత్పత్తిని తగ్గిస్తుంది మరియు మంచి కొలెస్ట్రాల్ స్థాయిని పెంచుతుంది. మీకు గ్యాస్, ఉబ్బరం, అసిడిటీ, మలబద్ధకం సంబంధించిన ఏవైనా సమస్యలు ఉంటే, జీలకర్ర మీ సమస్యలన్నిటినీ పరిష్కరిస్తుంది. జీర్ణక్రియకు ఇది చాలా మంచి ఔషధం. డయాబెటిక్ రోగులకు జీలకర్ర విరుగుడుగా సహాయపడుతుంది. ఇది ఇన్సులిన్ స్థాయిలను పెంచుతుంది. ఐరన్ లోపం అనీమియా ఉన్నవారు తప్పనిసరిగా జీలకర్రను ఆహారంలో చేర్చుకోవాలి. బహిష్టు సమయంలో దీన్ని తీసుకోవడం వల్ల చాలా ప్రయోజనాలు ఉన్నాయి. మొటిమలతో బాధపడేవారికి కూడా జీలకర్ర ఎంతో మేలు చేస్తుంది. ఇది యాంటీ ఫంగల్, యాంటీఆక్సిడెంట్ లక్షణాలను కలిగి ఉంది. ఇది ముఖం మీద మొటిమలు, మచ్చలను వదిలించుకోవడానికి సహాయపడుతుంది. ఇది మీ ఆహారంలో చేర్చుకోవడం చాలా ముఖ్యం అంటున్నారు నిపుణులు. అంతేకాదు..గర్భిణీలకు కూడా జీలకర్ర నీరు చాలా ఉపయోగకరంగా ఉంటుంది. గర్భిణీలలో జీర్ణక్రియ మెరుగు పడుతుంది. కార్బోహైడ్రేట్లను జీర్ణం చేసేందుకు అవసరం అయ్యే ఎంజైమ్‌లు ఉత్పత్తి చేస్తుంది. అంతేకాదు.. పాలిచ్చే తల్లులు కూడా రోజూ జీలకర్ర నీటిని తాగడం మంచిది. జీలకర్ర నీటిని తాగడం వల్ల పాలు బాగా ఉత్పత్తి అవుతాయి. జీలకర్రలో ఐరన్ సమృద్ధిగా ఉంటుంది. ఇది రక్తహీనత రాకుండా చూస్తుంది. తల్లీ బిడ్డలను ఆరోగ్యంగా ఉంచుతుంది. జీలకర్ర నీటితో శ్వాసకోశ వ్యవస్థ ఆరోగ్యం మెరుగుపడుతుంది. జీలకర్ర నీటిలోని యాంటీ కంజెస్టివ్ లక్షణాలు ఛాతిలో పేరుకుపోయిన మ్యూకస్ కరిగింపజేస్తుంది. జీలకర్ర నీటిని తాగడం వల్ల శ్వాసకోశ సమస్యలు తగ్గుతాయి. ఇందులో పొటాషియం అధికంగా ఉంటుంది. మన శరీర పనితీరుకు ఇది ఉపయోగపడుతుంది. ఇది హైబీపీని తగ్గిస్తుంది. ఉప్పు వల్ల కలిగే దుష్ప్రభావాల నుంచి రక్షిస్తుంది.

# సౌత్ క్యారెక్టర్లే గొప్ప..



మన గళం సౌత్‌లో కొన్ని సినిమాలు చేసి బాలీవుడ్‌కు వెళ్లే హీరోయిన్లందరూ.. ఇక్కడి సినిమాలను తక్కువ చేసి మాట్లాడ్డం ఎన్నో సందర్భాల్లో జరిగింది. చాలామంది ఇక్కడి సినిమాలను డీగ్రేడ్ చేసిన వాళ్లే. కెరీర్ బాగున్నంత కాలం తమ వద్దకు వచ్చే గ్లామర్ పాత్రలకు ఓకే చెప్పి సినిమాల్లో నటిస్తారు. కానీ ఇక్కడ డౌన్ అయి అక్కడ కొన్ని మంచి పాత్రలు పడగానే.. సౌత్ వాళ్లు తమ టాలెంట్‌ను గుర్తించలేదని.. గ్లామర్ డాల్ లాగా చూశారని.. సరైన పాత్రలు ఇవ్వలేదని బురదజల్లే ప్రయత్నం చేస్తారు. ఐతే పూజా హెగ్డే మాత్రం దీనికి భిన్నంగా మాట్లాడి ఆశ్చర్యపరిచింది. ఆమె స్వతహాగా బాలీవుడ్ హీరోయినే. కానీ తెలుగు, తమిళంలోనే మంచి పాత్రలు పడ్డాయి. హిట్లు కూడా ఇక్కడే వచ్చాయి. ఐతే ఈ మధ్య తెలుగులో ఆమెకు ఛాన్సులు తగ్గాయి. తమిళంలో కొంచెం బిజీ అయింది. హిందీలో కూడా అవకాశాలకు లోటు లేదు. ఐతే ఒక ఇంటర్వ్యూలో పూజా మాట్లాడుతూ.. బాలీవుడ్ తనకు సరైన పాత్రలు ఇవ్వలేదని వాపోయింది. అక్కడి వాళ్లు తనను గ్లామర్ హీరోయిన్ లాగే చూశారని.. పెద్దగా గుర్తింపు లేని పాత్రలే ఇచ్చారని వ్యాఖ్యానించింది. కానీ సౌత్ సినిమాల్లో మాత్రం తనకు మంచి మంచి క్యారెక్టర్లు దొరికాయని ఆమె చెప్పింది. చివరగా తాను నటించిన 'రెట్రో' సినిమాలో కార్తీక్ సుబ్బరాజ్ అద్భుతమైన పాత్ర డిజైన్ చేశాడని.. తాను ఎలా పెర్ఫామ్ చేయగలనో ఆ సినిమా చూపించిందని ఆమె చెప్పింది. ఇలాంటి పాత్రలు మరిన్ని చేయాలని ఉందని పూజా పేర్కొంది. తెలుగులో కూడా పూజా అరవింద సమేత, రాధేశ్యామ్ లాంటి చిత్రాల్లో నటనకు ప్రాధాన్యం ఉన్న పాత్రలే చేసింది. బాలీవుడ్లో మాత్రం 'మొహెంజదారో'లో మినహాయిస్తే దాదాపుగా అన్నీ గ్లామర్ క్యారెక్టర్లే చేసింది పూజా.

# రిలీజ్‌కు ముందే వంద కోట్లు



మన గళం ఒకప్పుడు సౌత్ ఇండియాలో రజినీకాంత్‌ను మించిన స్టార్ లేడు అన్నట్లుండేది పరిస్థితి. ఆయన సినిమాల బడ్జెట్లు, బిజినెస్‌లు, వసూళ్లు అన్నీ కూడా వేరే లెవెల్లో ఉండేవి. వంద కోట్ల వసూళ్లు వస్తే అద్భుతం అనుకునే రోజుల్లోనే 'రోబో' మూవీతో వందల కోట్ల వసూళ్లు తెచ్చిపెట్టిన ఘనత ఆయన సొంతం. ఐతే గత కొన్నేళ్లలో రజినీ నటించిన పలు చిత్రాలు తీవ్రంగా నిరాశపరిచాయి. 'జైలర్'ను మినహాయిస్తే అన్నీ ఫెయిల్యూర్లే. పేట, పెద్దన్న, వేట్టయాన్ లాంటి చిత్రాలకు అయితే అసలు హైపే లేదు. 'జైలర్' కూడా రిలీజ్ తర్వాతే పుంజుకుంది. కానీ సూపర్ స్టార్ కొత్త చిత్రం 'కూలీ' సంగతి మాత్రం వేరు. ఈ సినిమా మొదలైన దగ్గర్నుంచే మంచి హైప్ తెచ్చుకుంది. రిలీజ్ టైంకి ఆ హైప్ మల్టిప్లై అయింది. గత కొన్నేళ్లలో ఇంత హైప్ తెచ్చుకున్న సినిమా ఇంకోటి లేదు అనే పరిస్థితి కనిపిస్తోంది. 'కూలీ'కి అడ్వాన్స్ బుకింగ్స్ అలా జరుగుతున్నాయి మరి. 'కూలీ' ఫస్ట్ షో పడడానికి ముందే వసూళ్లు రూ.100 కోట్లను టచ్ చేసేలా కనిపిస్తుండడం విశేషం. ఇప్పటికే వరల్డ్ వైడ్ అడ్వాన్స్ బుకింగ్స్‌తో ఈ చిత్రం రూ.70 కోట్ల దాకా రాబట్టింది. సినిమా రిలీజ్ కావడానికి ఇంకా ఒక రోజు పైన సమయం ఉంది కాబట్టి.. ఆలోపు బుకింగ్స్‌తో రూ.100 కోట్ల మార్కును టచ్ చేయడం ఖాయంగా కనిపిస్తోంది

# నిధి అగర్వాల్‌కు ఇష్టమైన ఫుడ్



మన గళం టాలీవుడ్ ఇండస్ట్రీలో నిధి అగర్వాల్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. ఇస్మార్ట్ శంకర్ సినిమాతో పాపులర్ అయిన ఈ అందాల తార... ఇటీవల హరిహర వీరమల్లు సినిమాతో తెలుగు ప్రేక్షకుల ముందుకు వచ్చింది. త్వరలోనే ప్రభాస్ నటిస్తున్న రాజా సాబ్ సినిమాతో కూడా మరోసారి మెరువనుంది. ఇప్పటికే ఈ సినిమా షూటింగ్ పూర్తి కాగా... డిసెంబర్ లో మూవీ రిలీజ్ కానుంది. అయితే ఇలాంటి నేపథ్యంలో హీరో ప్రభాస్ అలాగే ఆయన పెద్దమ్మ శ్యామల దేవికి ప్రత్యేక ధన్యవాదాలు చెప్పింది హీరోయిన్ నిధి అగర్వాల్. ఈ మేరకు సోషల్ మీడియాలో వీడియోను కూడా పంచుకుంది. తాజాగా ప్రభాస్ ఇంటి నుంచి...కాకినాడలో ఉన్న హీరోయిన్ నిధి అగర్వాల్ కు భోజనం వచ్చింది. ప్రభాస్ పెద్దమ్మ శ్యామలాదేవి ప్రత్యేకంగా.. ఆహారాన్ని వండి మరీ పంపినట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలోనే ఆ వెజిటేరియన్ ఆహారాన్ని తింటూ నిధి అగర్వాల్ వీడియో చేశారు. తనకు ఇష్టమైన వెజిటేరియన్ ఆహారాన్ని ప్రభాస్ ఇంటి నుంచి పంపించారని ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రభాస్ అలాగే ఆయన పెద్దమ్మ శ్యామలాదేవికి కృతజ్ఞతలు కూడా తెలిపారు హీరోయిన్ నిధి అగర్వాల్. చివరలో ఫ్లయింగ్ కిస్ లు కూడా ఇచ్చారు. దీనికి సంబంధించిన వీడియో వైరల్ గా మారింది.ఇక ప్రభాస్ ఇంటి నుంచి వచ్చిన భోజనం లో పప్పు, సాంబార్, పెరుగు, ఏపీ స్పెషల్ వంటకాలు, స్వీట్స్ ఉన్నాయి.

# దేశం కంటే ఎవరూ గొప్ప కాదు:

మన గళం : తరచూ భారత్‌పై అక్కసు వెళ్లగక్కడం పాకిస్థాన్‌కు అలవాటుగా మారిపోయింది. పహల్గాం ఉగ్రదాడి తర్వాత ఇరుదేశాల మధ్య పరిస్థితులు చాలా క్లిష్టంగా మారిన సంగతి తెలిసిందే.ఆ దేశంతో ఎలాంటి సంబంధాలు పెట్టుకోవద్దని.. క్రికెట్ విషయంలోనూ కఠినంగా వ్యవహరించాలనే డిమాండ్లు వస్తున్నాయి. ఇటీవల ప్రపంచ ఛాంపియన్‌షిప్ ఆఫ్ లెజెండ్స్ టోర్నీ నుంచి భారత ఛాంపియన్స్ వైదొలిగింది. ఇప్పుడు అందరి దృష్టి ఆసియా కప్‌పై పడింది. సెప్టెంబర్ 9 నుంచి ప్రారంభం కానున్న ఈ టోర్నీలో భారత్-పాక్ మ్యాచులు జరుగుతాయా?అంటే చెప్పలేని పరిస్థితి. ఈ క్రమంలో దేశం కంటే ఏదీ ముఖ్యం కాదని మాజీ క్రికెటర్ హర్భజన్ సింగ్ వ్యాఖ్యానించాడు. "ఏది ముఖ్యమో.. ఏది కాదో అర్థం చేసుకోవాల్సిన అవసరం బీసీసీఐకి ఉంది. నా వరకైతే.. కుటుంబాలను వదిలి, జీవితాలను త్యాగం చేస్తూ సరిహద్దుల్లో పోరాడే సైనికులే ముఖ్యం. వారి త్యాగఫలంతోనే మనం ఇలా ఉండగలుగుతున్నాం. దాంతో పోలిస్తే మ్యాచ్ ఆడకపోవడం చాలా చిన్న విషయం. మన ప్రభుత్వ వైఖరి కూడా అలానే ఉంది. సరిహద్దుల్లో సైన్యం పోరాడుతున్న సమయంలో క్రికెట్ ఆడేందుకు వెళ్లడం సమంజసం కాదు. పెద్ద సమస్యలను పరిష్కరించుకోవాల్సిన అవసరం ఉంది. వాటితో పోలిస్తే క్రికెట్ చాలా చిన్న విషయం. ఎప్పుడైనా సరే దేశానికే మొదటి ప్రాధాన్యం" అని హర్భజన్ వెల్లడించాడు.

# ఈడీ విచారణకు హాజరైన సురేశ్ రైనా



మన గళం : ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్ ప్రమోషన్, మనీ లాండరింగ్ ఆరోపణలపై కేంద్ర దర్యాప్తు సంస్థ ఈడీ దర్యాప్తును వేగవంతం చేసింది. ఈ కేసులో తాజాగా భారత మాజీ క్రికెటర్ సురేశ్ రైనా విచారణకు హాజరయ్యారు. ఇవాళ ఉదయం ఢిల్లీలోని ఈడీ కార్యాలయానికి రైనా హాజరై, అధికారుల ముందు విచారణలో పాల్గొన్నారు.ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌ల ద్వారా దేశ వ్యాప్తంగా కోట్ల రూపాయల లావాదేవీలు జరుగుతున్నాయని, ఈ వ్యాపారంలో పలువురు సినీ, క్రీడా ప్రముఖులు ప్రమోషన్ల ద్వారా భాగస్వామ్యం అయ్యారనే అనుమానాలపై ఈడీ సుదీర్ఘంగా దర్యాప్తు చేస్తోంది. ఈ క్రమంలో సురేశ్ రైనా పేరు కూడా వెలుగులోకి వచ్చింది. రైనా ఒక ఆన్‌లైన్ గేమింగ్/బెట్టింగ్ యాప్ ప్రమోషన్‌లో పాల్గొన్నట్లు ఆరోపణలు ఉన్నాయి.మనీలాండరింగ్ నిరోధక చట్టం కింద కేంద్ర దర్యాప్తు సంస్థ అతని వాంగ్మూలాన్ని నమోదు చేయనున్నది.1ఇదీవ్ అనే యాప్‌కు సంబంధించిన అక్రమ బెట్టింగ్ కేసులో బుధవారం విచారణకు హాజరు కావాలంటూ సురేశ్ రైనాకు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ సమన్లు జారీ చేసిన విషయం తెలిసిందే. అక్రమ బెట్టింగ్ యాప్‌కు సంబంధించిన మనీలాండరింగ్ కేసులో విచారణకు రావాలని నోటీసుల్లో పేర్కొన్నారు. ఈడీ ఆదేశాల మేరకు సురేశ్ రైనా ఇవాళ విచారణకు హాజరయ్యారు.అక్రమ బెట్టింగ్ యాప్‌లకు సంబంధించిన కేసులను ఈడీ దర్యాప్తు చేస్తున్న విషయం తెలిసిందే. బెట్టింగ్ యాప్స్ చాలా మంది వ్యక్తులతో పాటు పెట్టుబడిదారులను రూ.కోట్లల్లో మోసం చేయడంతో పాటు భారీ మొత్తంలో పన్ను ఎగవేసినట్లు ఆరోపణలున్నాయి. సురేశ్ రైనా టీమిండియా మాజీ ప్లేయర్. ఇప్పటి వరకు టీమిండియా తరఫున 322 అంతర్జాతీయ మ్యాచులు ఆడి దాదాపు 8వేల పరుగులు చేశాడు. మూడు ఫార్మాట్లలో సెంచరీ చేసిన తొలి భారతీయ క్రికెటర్ రైనా. ఐపీఎల్‌లోనూ సీఎస్‌కే తరఫున ఆడాడు. ఐపీఎల్ రైనా కెరీర్ అద్భుతంగా ఉంది. 205 మ్యాచ్‌ల్లో 5,528 పరుగులు చేశాడు. నాలుగు సార్లు సీఎస్‌కేను చాంపియన్‌గా నిలబెట్టడంలో కీలకపాత్ర పోషించాడు.

# కెప్టెన్‌గా లక్కీ ఛాన్స్ కొట్టేసిన ధోని శిష్యుడు



మన గళం : టీం ఇండియా అండర్-19 జట్టు కెప్టెన్ ఆయుష్ మాత్రేకు మరో కీలక బాధ్యత వచ్చింది. ఇప్పటికే కెప్టెన్‌గా ఆకట్టుకున్న ఈ యువ ప్లేయర్.. మరో కొత్త జట్టుకు కెప్టెన్‌గా నియమితుడయ్యాడు. అలాగే, టీమిండియా టెస్ట్ ప్లేయర్‌కు కూడా లక్కీ ఛాన్స్ దక్కింది. ఇంగ్లాండ్‌లో టీమిండియాను అద్భుతమైన విజయానికి నడిపించిన అండర్-19 జట్టు కెప్టెన్ ఆయుష్ మాత్రేకు మరో కీలక బాధ్యత అప్పగించారు. కొత్త జట్టుకు నాయకత్వం వహించనున్నాడు. ఈ జట్టులో చాలా మంది స్టార్ ఆటగాళ్లు ఉన్నారు. భారత జట్టు తరఫున టెస్ట్ మ్యాచ్‌లు ఆడిన సర్ఫరాజ్ ఖాన్ కూడా ఈ జట్టులో చోటు సంపాదించాడు. ఆయుష్ మాత్రే కెప్టెన్సీలో ఇంగ్లాండ్‌లో జట్టు చాలా బాగా రాణించిన సంగతి తెలిసిందే. ఆ తర్వాత ఈ 18 ఏళ్ల ఆటగాడిని ఆస్ట్రేలియా పర్యటనకు కూడా కెప్టెన్‌గా నియమించారు. ఇప్పుడు ఆయుష్‌కు మరో జట్టుకు నాయకత్వం వహించనున్నాడు. వచ్చే నెలలో ప్రారంభమయ్యే బుచ్చిబాబు టోర్నమెంట్‌లో అండర్-19 జట్టు కెప్టెన్, ఓపెనర్ ఆయుష్ మాత్రే ముంబై జట్టుకు నాయకత్వం వహించనున్నాడు. భారత జట్టు మిడిల్ ఆర్డర్ బ్యాట్స్‌మన్ సర్ఫరాజ్ ఖాన్ కూడా ఈ 17 మంది సభ్యుల ముంబై జట్టులో చోటు దక్కించుకున్నాడు. దీంతో పాటు, అతని సోదరుడు ముషీర్ ఖాన్ కూడా జట్టులో చోటు సంపాదించాడు. ముంబై తరపున 8 ఫస్ట్ క్లాస్ మ్యాచ్‌లు ఆడిన సువేద్ పార్కర్‌ను జట్టుకు వైస్ కెప్టెన్‌గా నియమించారు. బుచ్చి బాబు టోర్నమెంట్ ఆగస్టు 18 నుంచి సెప్టెంబర్ 9 వరకు చెన్నైలో జరుగుతుంది. ఆగస్టు 18న తమిళనాడు డిస్ట్రిక్ట్స్ ఎలెవన్‌తో ఆడటం ద్వారా ముంబై తన ప్రచారాన్ని ప్రారంభిస్తుంది. ఇంగ్లాండ్‌లో రెండు సెంచరీలు చేసిన ఆయుష్ మాత్రే ఇప్పటివరకు 9 ఫస్ట్ క్లాస్ మ్యాచ్‌లు ఆడాడు. అతను 16 ఇన్నింగ్స్‌లలో 31.50 సగటుతో 504 పరుగులు చేశాడు. ఇందులో రెండు సెంచరీలు, ఒక హాఫ్ సెంచరీ ఉన్నాయి. దీంతో పాటు, టీమ్ ఇండియాలో తిరిగి అడుగుపెట్టడానికి ప్రయత్నిస్తున్న సర్ఫరాజ్ ఖాన్ 17 కిలోల బరువు తగ్గాడు. ఈ టోర్నమెంట్‌లో అతను బాగా రాణిస్తాడని భావిస్తున్నారు. దులీప్ ట్రోఫీ కోసం వెస్ట్ జోన్ జట్టులో సర్ఫరాజ్‌ను చేర్చగా, ముషీర్ ఖాన్‌ను ఈ జట్టులో రిజర్వ్ ప్లేయర్‌గా చేర్చారు.

Editor, Printed, Published and Owned by S. T. KHALEEL BASHA. H.NO. 46-156-E2, BUDHAVAR PETA, KURNOOL DIST. A.P. - 518004.
PRINTED AT G.K PUBLICATIONS, BANDIMETTA STREET, KURNOOL DIST. AP- 518004, RNI : APTEL/ 2017/74310